THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్ నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

100490.

సంపుటి 18 సంచిక 178 || హైద్రాబాదు మంగళవారం 6 జులై 1965 4 పేజీలు 7 పైసలు || స్థాపితం: 1926 రి. నెం H 92

ప్రభుత్వ రంగంలో ఆరు బేకరీల ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 5

ఆరు ప్రదేశాలలో ప్రభుత్వ రంగమందు ఆరు ఆధునాతన బేకరీల్ని ఏర్పాటు చేయాలని ఈవేళ కేంద్రప్రభుత్వం ఉన్నతస్థాయి చర్చల్లో ఆమోదించింది. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు నగరాలల్లోను, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కేరళ రాష్ట్రాల్లోను ఈబేకరీలు ఏర్పాటవుతాయట. ఉత్తమ స్థాయి రొట్టె పదార్థాల తయ్యారీకి ప్రోత్సాహ మివ్వడానికి బియ్యం వాడకం ప్రాంతాల ప్రజలకు రొట్టెలను అలవాటుపరిచే ప్రయత్నానికి ఈబేకరీలు ఉద్దేశించబడ్డాయి. కొలంబో పథకం ప్రకారం రు. 27 లక్షలు విలువచేసే యంత్రాలు ఈబేకరీల నిమిత్తం ఆస్ట్రేలియానుండి తెప్పిస్తారు. 1.28కోట్ల ఖర్చుతో 25వేల టన్నుల గోధుమపిండి వాడకంతో బిస్కెట్ కంపెనీల అధ్యర్యాన వడువబడే ఈబేకరీల్లో 400 గ్రాములరొట్టెరూ 50 పైసలు అమ్ముతారట.

అమ్మకమునకు

హైదరాబాద్, ఖైరతాబాద్‌లో స్వాధీనంతో రెండంతస్తుల బంగ్లా, బంజారాహిల్స్‌లో ప్లాట్లు అమ్మకమునకు సిద్ధంగా వున్నవి.

సంప్రదించండి:

అన్నారి

6-2-987, ఖైరతాబాద్,

ఇండియా బిల్డర్స్ ఎదుట.

కచ్ ఒప్పందం రాజ్యాంగ విరుద్ధం

న్యాయస్థానం ద్వారా తగు చర్యలు తీసుకోవాలని ఎస్. ఎస్. పి. తలంపు

న్యూఢిల్లీ, జులై 5

కచ్ కాడువ ఒప్పందము అమలు జరుపకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిరోధించేందుకు న్యాయస్థానంద్వారా తీసుకోదగు చర్యలను తీసుకోవాలని సంయుక్త సోషలిస్టుపార్టీ తలపోస్తున్నది.

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ సమితి ఇక్కడికి సమీపాన ఘజియాబాదులో నాలుగు దినాలుగా జరుపుతున్న సమావేశం నిన్న ముగిసింది.

భారత భూభాగం భవిష్యత్తును కోల్పే అధికారం భారత రాజ్యాంగములో పేర్కొనబడని పద్ధతిని ఒక పరాయి మధ్యవర్తిత్వ సంఘానికి అప్పగిస్తూ భారత-పాకిస్తాన్‌లు ఒప్పందం చేసుకోడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్. ఎస్. పి. జాతీయసమితి భావించింది.

భారత భూభాగంలో పాకిస్తానీ పోలీసులు గస్తీ తిరుగకుండా నిరోధించేందుకుగాను ఒక వలంటీర్ దళాన్ని కూడా సంయుక్త సోషలిస్టుపార్టీ తయ్యారు చేయనున్నది. కచ్ ఒప్పందానికి నిరసనగా ఆగస్టు 1-లో కమాన్య జయంతి-ఆందోళన జరుపాలని నిర్ణయించబడింది.

ఈజాతీయ సమితి సమావేశానికి శ్రీ ఎస్. ఎం. జోషి అధ్యక్షత వహించారు.

అపార పరిస్థితి తీవ్రంగా దిగవానిల్లిన రాజస్థాన్, బిహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రాల్లో ఆందోళనలు జరుపడానికి కూడా ఎస్. ఎస్. పి. జాతీయ సమితి తలపెట్టింది. దారిద్ర్య నిర్మూలన, నిరాయుధీకరణల కోసం భారత ప్రభుత్వం నిరంతర క్రమ కావించాలని ఈరెండు లక్ష్యాలతో అమెరికా రష్యాల అధ్యక్షులు ఆరు నెలల కొకసారి సమావేశం కావాలనీ కూడా సూచించబడింది. తూర్పు జర్మనీ, ఇజ్రాయిల్, తైవాన్, ఉత్తర కొరియాల్లో ప్రభుత్వాన్ని పరిగణించాలని కోరబడింది.

కచ్ ఒప్పందం నిరసన తీర్మానం

బొంబాయి కార్పొరేషను తోసివేత

బొంబాయి, జులై 5

కచ్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని విమర్శించడానికి ప్రతిపక్షాలవారు తెచ్చిన ఒక తీర్మానాన్ని బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో నేడు తోసివుచ్చారు.

ఈ తీర్మానాన్ని ఒక కాంగ్రెసు సభ్యుడు వ్యతిరేకించగా నోటి ఓటుతో తోసివుచ్చబడింది. అనంతరం ఓటింగ్ తీసుకున్నప్పుడు కూడా తీర్మానము వీగిపోయింది. దానితో ప్రతిపక్షము వాకౌట్ జరిపారు.

కార్పొరేషన్ ముస్లిం లీగ్ సభ్యులు ఓటింగులో తటస్థంగా వ్యవహరించారు. వారు వాకౌట్‌లో కూడా పాల్గొనలేదు.

అనర్థ దాయకం

జనసంఘ కార్యదర్శి హెచ్చరిక

జైపూర్, జులై 5

భారతీయ జనసంఘ కార్యదర్శి లాలరాజ్ మధోక్ నిన్నటి దినము ఇచ్చట పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కచ్ ఒప్పందము ఒక గొప్ప పొరబాటని అన్నారు ఈఒప్పందము ప్రకారం దురాక్రమణచేసిన భూభాగమునుండి పాకిస్తాన్ దళములను వెనుకకు తరలించుటతో పాటు నిర్వివాదాంశమైన భారత భూభాగమునుండి భారత సేనలను కూడా వెనుకకు తరలించడము వలన దురాక్రమణ చేసినవారు దురాక్రమణకు గురైనవారు ప్రపంచము చూపులో ఒకటే అయినారని వీరన్నారు మన భూభాగములోని కీలక ప్రదేశమైనదిగుంపురై భాగంగుండా పాకిస్తాన్ దళములకు కావలా తిరిగే హక్కు నివ్వడమువలన మన దేశ గౌరవ ప్రతిష్ఠలకు ఈఒప్పందమువలన హాని కలిగినదని కూడ కాల్ రాజ్ మధోక్ అన్నారు. ఇంతకంటె హీనమైన విషయమేమనగా మనము ఈ విషయములో మధ్యవర్తిత్వ సూత్రమునకు ఒప్పుకోవడము ఇంతకు పూర్వము పదే పదే మనము మన రాజ్యాధికార విషయములలోను జాతి గౌరవ ప్రతిష్ఠలకు హాని కలుగు విషయములలోను మధ్యవర్తిత్వము నకు ఒప్పుకోమని ఎలుగెత్తి చాటి ఇప్పుడు దానికి భంగకరమైనమార్గాన్ని ఆమోదించామని కాబట్టి ఈఒప్పందము అనేక చిక్కులకు అనర్థములకు దారితీయవచ్చునని గట్టిగా హెచ్చరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గ సమావేశం

జులై 12న కచ్ ఒప్పందం పరిశీలన

న్యూఢిల్లీ, జులై 5

కచ్ ఒప్పందాన్నిగురించి పరిశీలించడానికి పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యవర్గం జులై 12 న సమావేశమౌతుంది. పార్టీ నాయకుడు శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తన విదేశీ పర్యటన విశేషాలను నివేదిస్తారు

పార్టీ కార్యదర్శి శ్రీ కె. సి. పంత్ ఈవేళ ప్రధాని శ్రీ శాస్త్రిని కలిసి మాట్లాడారు.

100 గంటలలో నిర్మించిన గాజు భవనం

లండను జులై 5

కర్మాగారంలో తయారైన గాజు భాగాలతో పడంతస్థుల నివాస భవనాన్ని ఇటీవల లండనులో 100 గంటలలో నెలకొల్పినారు, ఇట్టి భవనాన్ని నెలకొల్పడానికి నిపుణులవసరం లేదు. యంత్ర పరికరాలవసరం లేదు భవనానికి పెయింటు వంటివేమీ అవసరంలేదు, అగ్నిప్రమాదాల వల్ల భయం ఉండదు. 180 మైళ్ళ వేగంలో గాలి వీచినా తెరువేమీ జరగదు భవనానికి భాగములన్నీ పాతగాజుతో తయారైనట్టివి. ఒక భాగాన్ని మరొక భాగాన్ని ఉక్కు "కీళ్ళ"తో కలుపుతారు. మామూలు పద్ధతిలో నిర్మించే భవనం కంటే తక్కువ ఖర్చుతో యీభవనాన్ని నెలకొల్పవచ్చు.

కామన్వెల్తు శాంతి సంఘం జెనీవా ప్రయాణం రద్దు

జెనీవా, జులై 5

బ్రిటన్, ట్రినిడాడ్, ఘనా, సైప్రియాలతో కూడిన బ్రిట్నాం కామన్వెల్తు శాంతిసంఘము ఇటీవలి పరిణామాలు కారణముగా తన జెనీవా ప్రయాణం వాయిదా వేసుకొంది.

ఈవిషయం ఇక్కడగల ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి ఉథాంటుకు తెలుపబడింది.

అసలు ఈకామన్వెల్తు శాంతిసంఘం 7 వ తేదిన ఇక్కడ ఉథాంట్‌తో చర్చించవలసిఉంది.

సింహళంలో విధ్వంసశక్తుల రహస్య ప్రజ్వలన?

కొలంబో, జులై 5

సింహళంలో వివిధ ప్రభుత్వశాఖల్లో రహస్య విధ్వంస కార్యక్రమాలు అధికమవుతున్న పరిస్థితుల్ని గురించి యీ కార్యక్రమాల వెనుకగల శక్తులను గురించి విచారించేందుకు సింహళప్రభుత్వం ఒక సత్య సంఘాన్ని నియమించనున్నట్లు తెలుస్తున్నది.

సింహళ అపరాధ పరిశోధక యంత్రాంగం ఈ పరిస్థితులను గురించి పరిశీలించి ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేసింది.

గత రెండు మాసాలుగా సింహళములో వామపక్ష విధ్వంస కార్యక్రమాలు ఉద్ధృతమౌతున్నట్లు వార్తాపత్రికలలో విశేషాలను బట్టి తెలుస్తున్నది. జాతీయ ప్రభుత్వ కృషిని ధ్వంసం చేయడానికి ఈ వామపక్ష శక్తులు పని చేస్తున్నాయట. ఉన్నతోద్యోగులు పలువురు ఈ శక్తులకు చేయూతగా ఉంటున్నారట కూడా.

సింహళ సైన్యంలో కూడా ఆందోళన వాతావరణం ఉన్నట్లుపైనిశాధికారులు కూడా రాజకీయ, వర్గ, మత కూటములుగా తయారై వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది.

సింహళ ప్రధాని ఆరోగ్యం

గత సోమవారమునాడు చికిత్సకోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన సింహళ ప్రధాని డడ్లీ సేనానాయకే ఆరోగ్య పరిస్థితిని గురించి అధికార పూర్వక ప్రకటన ఏమీ జరగడం లేదు బుధవారమునాడు మాత్రం ఆయన తన తల్లి అర్థరోగం నిమిత్తం ఆసుపత్రి నుండి వచ్చిమళ్ళీ ఆ సాయంత్రమే ఆసుపత్రిలో చేరారు.

వామపక్ష పత్రికలు డడ్లీ సేనానాయకే ఇక ప్రధాని పదవిని నిర్వహించజాలనంత అనారోగ్య స్థితిలో ఉన్నట్లు వ్రాస్తున్నాయి.

పాకిస్తాన్‌లో నేపాల్ రాజు పర్యటన

ఖాట్మండు, జులై 5

నేపాల్ రాజు మహేంద్ర జులై 7వ తేదీ నుండి పాకిస్తాన్‌లో పర్యటిస్తారని రావల్పిండి నుండి ప్రధానమైన వార్త గూర్చి తమకేమీ తెలియదని నేపాల్ మంత్రిమండలి అధ్యక్షులు సూర్యబహాదర్ థాపా తెలిపారు.

బెన్ బెల్లా సురక్షితంగా వున్నాడు

హైలీసెలాసీ ప్రకటన

అడిస్‌అబాబా, జులై 5

మాజీ అల్జీరియన్ అధ్యక్షుడు బెన్ బెల్లా భద్రతపట్ల తనకు మాతన ఆల్జీరియా ప్రభుత్వంనుండి ప్రత్యేక హామీ లేఖ ద్వారా తెలియజేయబడిందని ఇథోపియా చక్రవర్తి హైలీసెలాసీ వెల్లడించాడు.

కర్నల్ బౌమెడిన్, విదేశాంగ మంత్రి అజీజ్ బౌటెఫ్లికా తనకు వ్యక్తిగతంగా బెన్ బెల్లా సురక్షితంగానే వున్నట్టు తెలిపారని నిన్న జరిగిన పత్రికావిలేఖరుల సభలో హైలీసెలాసి చెప్పినట్టు ఇథోపియా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ లేఖద్వారా వచ్చిన వర్తమానం తనకు సంతృప్తి కలిగించిందని, మాజీ అల్జీరియా నాయకున్ని సజీవంగా వుంచవలసిందని తాను కోరానని చక్రవర్తి చెప్పారు.

చక్రవర్తి తన వర్తమానాన్ని తన విదేశాంగ మంత్రిద్వారా అల్జీరియాకు పంపించారు.

చింతల బస్తీలో రాగితీగె దొంగల ముఠా అరెస్టు

హైదరాబాద్, జులై 5

నగరములోను, శివార్లలోను టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలను అపహరిస్తున్న ఒక ముఠాను నేడు చింతలబస్తి ప్రాంతములో నగర పోలీసులు అరెస్టు చేశారు. నేడు అరెస్టయిన వారు 11 మంది ఉన్నారు. వీరివద్ద నాలుగువేల రూపాయల విలువచేసే రాగి తీగెను కూడా పోలీసులు స్వాధీనపరచుకున్నారని తెలుస్తున్నది.

అరెస్టయినవారిని మేజిస్ట్రేట్ ముందుకుతేగా దర్యాప్తు జరిగేదాకా పోలీసు కస్టడీలో ఉంచేట్లు ఉత్తర్వు చేశారు.

తరచు రాగితీగె దొంగతనాలు జరుగున్నట్లు తంతి తపాలాశాఖ వారు ఫిర్యాదులు చేయడము ఇటీవల పరిపాటి అయింది. నగర పోలీసు అధికారులు, జిల్లాపోలీసు అధికారులు, తంతి తపాలాశాఖవారు ఇటీవలసమావేశమై ఈరాగితీగె దొంగతనాల్ని గురించి దర్యాప్తుచేసి నేరస్తుల్ని పట్టుకొనే బాధ్యత నగర పోలీసులకు అప్పగించారు.

ఉస్మానియా నర్సింగ్ సిబ్బంది మెరపు సమ్మె

సూపరింటెండెంట్ పాశాన్యవైఖరికి నిర

హైదరాబాద్

ఉస్మానియా [illegible] మగ నర్సులు, ఆడ నర్సులు సూపరింటెండెంట్ పాశాన్యవైఖరికి నిరసన సూచకముగా నేడు మెరుపు సమ్మె జరిపారు.

గతరాత్రి ఉస్మానియా ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగంలో పనిచేస్తున్న ఒక నర్సుమీద ఒకస్వీపరు అత్యాచారం చేయబోగా చుట్టు ప్రక్కలవారు ఆ స్వీపరును బలవంతాన బైటికి పంపించివేశారనీ ఈఆగ్రామానికిగాను కాశ్కాలిక సూపరింటెండెంట్ డా॥ దయానందరావు ఆ స్వీపరును సస్పెండు చేయగా నేడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ పాయ్ వచ్చి ఎట్టి విచారణ లేకుండానే ఆస్వీపరును పనిలోనికి తీసుకున్నారనీ ఈ చర్యకు నిరసనగా నేడు నర్సులు మెరుపు సమ్మె జరిపారనీ తెలుస్తున్నది.

ఉస్మానియా ఆసుపత్రి పరిపాలనా సామర్థ్యం దిగజారిపోతున్నదనీ పని చేస్తున్నవారి గౌరవమర్యాదలు కాపాడబడడం లేదనీ ఇటువంటి పరిస్థితుల్లో నర్సింగ్ వృత్తి ప్రాధాన్యమే కుంటు పడగలదనీ కావున ప్రభుత్వము తగు చర్యలు గైకొనాలనీ కోరుతూ రాష్ట్ర వైద్య సిబ్బంది యూనియన్ నగరశాఖ కార్యదర్శి శ్రీ జి. రామచందర్ ఒక ప్రకటన చేస్తున్నారు.

ఉస్మానియాలో నర్సింగ్ సిబ్బంది సమ్మె తలపెట్టడం ఇదే ముదటి పర్యాయమని తెలుపబడుతున్నది.

న్యూఢిల్లీ, జులై 5

జూన్ నెల 21వతేదిన శ్రీనగర్‌లో ఆరోగ్యంపాలైన కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్. పి. రామస్వామి నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు. డాక్టర్లు పరీక్షించి ఆయన ఆరోగ్యపరిస్థితి మంచిగానే ఉన్నదని చెప్పారు.

పల్నాటి సీమలో ప్రతాపదేవరాయని రాజ్యం

శాసన పరిశోధనలలో "సందేశకావ్యం" అను 70 సంస్కృత శ్లోకాలు లభ్ధి

హైదరాబాద్, జులై 5

ఆంధ్రప్రదేశ్ పురాతత్వశాస్త్రశాఖ ఆధ్వర్యాన గత డిసెంబరునుండి ప్రత్యేకముగా పనిచేస్తున్న శాసన పరిశోధన శాఖ అనేక శిలా శాసనాలను, తామ్రశాసనాలను సంపాదించింది. ఈశాసనాలు 7 నుండి 25 శతాబ్దుల మధ్య కాలమునాటివని తెలుస్తున్నది. కడప, గుంటూరు, నల్లగొండ జిల్లాల్లో ఇవి దొరికాయి. వరంగల్ జిల్లాలో పరిశోధన ప్రారంభమై ఇప్పటికి నాలుగుశాలూ కాలో పరిపూర్తి అయింది.

ఈశాసన పరిశోధన శాఖకు లభించిన వాటిలో నృసింహకవి రచిత "సందేశ కావ్యం" అను 70 సంస్కృత శ్లోకాలు ఉన్నాయి. గుంటూరు జిల్లాలోని నాగులేటి తీరంలో ప్రతాపదేవరాయలు పాలించిన ఒకరాజ్యం ఉండేదనీ ఒక స్తూపము కూడా కలదనీ తెలుపబడుతున్నది.

మైసూర్, గోవా మంత్రుల నిరాశ

విశాఖపట్టణాన్ని ఉక్కు కర్మాగారానికి నెలెక్టు చేయడంపై

మైసూర్-గోవా, జులై 5

ప్రభుత్వ విభాగంలో పర్యవచలదే బదవ ఉక్కు కర్మాగారానికై విశాఖపట్టణం సిఫారసు చేయబడటం గోవా గాని లేక హుబ్లీ గాని నెలెక్టు చేయబడనందుకు మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప గోవా పరిశ్రమల మంత్రి టానీ ఫెర్నాండెస్ నిరాశనువ్యక్తము చేశారు.

ఈ రెండు స్థలాలలో పెద్ద ఉక్కు కర్మాగారాలు కాకపోయినా సాలీనా లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే చిన్న మిల్లుల ఏర్పాటు చేయవచ్చని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడినారు.

కవాడిగూడా మున్సిపల్ కౌన్సిలర్ నిరాహార దీక్ష

హైదరాబాదు, జులై 5

డి. బి. ఆర్. మిల్స్‌లో పని చేస్తున్న 5గురు కార్మికుల్ని తొలగించినందుకు నిరసనగా తిరిగి వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలనికోరుతూ ఐ.ఎన్.టి.యు.సి. కార్యకర్త కవాడిగూడా మున్సిపల్ కౌన్సిలర్ అగు శ్రీ ముత్తయ్యగౌడ్ నేటి సాయంత్రము నుండి నిరాహారదీక్ష ప్రారంభించారని తెలుస్తున్నది.

నేడే ప్రధాని శ్రీ శాస్త్రి ఆగమనం

భారతప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేటి ఉదయము 11-15లకు ప్రత్యేకవిమానములో నగరానికి వస్తున్నారు. ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వడానికి నగర పౌరులు ఉత్సుకులయినారు. ఆయన నేటి సాయంత్రము 5-30లకు జార్ వాజా ప్రాంతంలో స్టేట్ ఆర్చివ్స్ భవనాలకు ప్రారంభోత్సవంచేస్తారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ఆలిండియా రేడియో కేంద్రము రాత్రి 9-30 లకు ప్రసారం చేస్తుంది. విజయవాడ కేంద్రం రిలేచేస్తుంది. ఈ కార్యక్రమాన్ని తిలకించగోరే ప్రజల సౌకర్యార్థం ఆర్ టి సి. ప్రత్యేకబస్సుల సేర్పాటుచేస్తున్నది. ఈబస్సులు రెండు సచివాలయం నుండి, మరో రెండు నికింద్రాబాద్ స్టేషన్ నుండి సాయంత్రము 4-15లకు బైలుదేరుతాయి. మరోబస్సు ఉస్మానియా యూనివర్సిటీ నుండి బైలుదేరడానికి సిద్ధముగాఉంచబడుతుంది. సాయంత్రం 5నుండి 7గంటల వరకు పాత ఎం.ఎల్.ఏ క్వార్టర్సు, కాజమహల్ హోటల్ మీదుగాయూనివర్సిటీ వైపుపోయేమార్గంలో శకటాలను న్యూసైన్సుకాలేజి, వై.ఎం.సి.ఏ, బర్కత్‌పురాస్క్వేర్, ఆంధ్రయువతి మండలి మీదుగా మళ్ళిస్తూ నగర పోలీసుశాఖ ఒక ప్రకటన చేసింది.



నిస్తేజంగా అల్జీరియా స్వాతంత్ర్యోత్సవం

ప్రధానిగా కర్నల్ బౌమిడైన్ సందేశ ప్రసంగం

అల్జీర్స్, జులై 5

అల్జీరియా తృతీయ స్వాతంత్ర్య దినోత్సవాలు నేడు అధికార పూర్వకంగా జరిగాయన్నమాటేగాని ప్రజలు ఉత్సాహంతో పాల్గొనలేదు. ప్రభుత్వ భవనాలమీద తప్ప మామూలు గృహాల మీద పతాకాలు ఎగురనేలేదు. విప్లవనాయకుడు కర్నల్ బౌమిడైన్ నేడు అల్జీరియా ప్రధానిత్వాన్ని స్వీకరించి స్వాతంత్ర్య దినప్రసంగం కావించాడు.

కర్నల్ బౌమిడైన్ అల్జీరియా మృతవీరుల సమాధిని సందర్శించి పుష్పాంజలి పటించాడు బౌమిడైన్ ప్రధానిత్వం స్వీకరించడని వారం దినాల క్రితం కూడా అధికార ప్రతినిధులు అన్నారు. కాని నూతన ప్రభుత్వ నిర్మాణానికి ఎవ్వరూ ముందుకు రాకపోవడంవల్ల బౌమిడైన్ తానే ప్రధానిత్వం స్వీకరించక తప్పలేదని అంటున్నారు. అయినప్పటికీ అల్జీరియా రాజ్యాంగసభగల జాతీయ విముక్తి ఫ్రంట్‌ను కాదని ఎన్నాళ్ళో బౌమిడైన్ అధికారంలో ఉండజాలడని అభిజ్ఞవర్గాలంటున్నాయి.

కర్నలు బౌమిడైన్ నేడు స్వాతంత్ర్యదిన ప్రసంగంచేస్తూ నవంబరులో అల్జీర్సులో ఆఫ్రేషియా శిఖరాగ్ర సమావేశం జరుగుతుందని ప్రకటించాడు. అల్జీరియాలో ఎన్నో సంస్కరణలు జరగాల్సి ఉందనీ వాటిని అమలు జరుపగలమని బౌమిడైను అన్నాడు.

సామ్రాజ్యవాద ప్రాబల్యం క్రింద అణగారుతున్న రాజ్యాలన్నిటితో అంటే పాలస్తీనా నుండి దక్షిణాఫ్రికావరకూ అన్నిటితో అల్జీరియా సహకారాన్ని అందజేస్తుందని బౌమిడైను ప్రకటించాడు. ఉత్తరాఫ్రికా రాజ్యాలు, అరబ్ లీగ్, ఆఫ్రికా ఐక్యతా సంస్థలతో కూడా తాము సహకరిస్తామన్నాడు. అల్జీరియా ఆంతరంగిక వ్యవహారాలలో ఏవరి జోక్యాన్నీ తాము సహించబోమని కూడా అతడన్నాడు.

బౌమిడైన్ ఆంబిక్ భాషలో ప్రసంగించాడు. విప్లవ జాతీయ సమితి నాతడు అధ్యక్షుడనీ తన అల్జీర్సు రేడియో ప్రకటించింది. ఈ సమితిలో ఇరువురే సివిలియనులు ఉన్నారు.

అల్జీరియా వ్యవహారాలలో జాతీయ విముక్తి ఫ్రంటే ప్రాముఖ్యము ఉంటుందని బౌమిడైను ప్రకటించాడు. ఫ్రంట్ పునర్నిర్మాణానికయి అధికారయుతంగా ఒక సమావేశం జరుగుతుందట. అల్జీరియాలో సందిగ్ధ వాతావరణం తొలిగిపోయిందని బౌమిడైను ప్రకటించాడు.

గుంతకల్లు, బెంగుళూర్ల మధ్య అదనపు ట్రంకు లైను

మైసూర్ సర్కిల్ పి.ఎం.జి. వెలడి

బెంగుళూరు, జులై 5

బెంగుళూరునుండి బళ్ళారి, గుల్బర్గా, నికింద్రాబాదు ప్రాంతాలకు ట్రంకు టెలిఫోను ఏర్పాట్ల విస్తరణకై తంతి తపాలాశాఖ గుంతకల్లు, బెంగుళూర్ల మధ్య అదనపు ట్రంకులైనువేసే అలోచన ఉన్నట్లు మైసూరు సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎం.వి. సారంగపాణి నేడు వెల్లడించారు.

ధార్వాడ్‌లో 400 లైన్‌ల ఆటో టెలిఫోను ఎక్స్‌ఛేంజి ఆమోదించబడిందనీ ఏడాదిలోగా పని పూర్తి అవుతుందనీ కూడా ఆయన తెలిపారు.

నేడు ప్రాంతీయ తంతి తపాలా సలహా సంఘం సమావేశం ఇక్కడ జరిగింది.

కచ్ ఒప్పందం పట్ల హర్షం

ప్రధానికి పంజాబ్ కాంగ్రెసు శాసన సభా కార్యవర్గం అభినందనలు

చండిగఢ్, జులై 5

పంజాబ్ శాసనసభా కాంగ్రెసు పార్టీ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై కచ్ ఒప్పందంపట్ల హర్షం వెల్లడించింది.

ఈఒప్పందం సాధనకు ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అనుసరించిన నిర్దిష్టమైన అచంచల వైఖరికి ఈకార్యవర్గం అభినందనలు తెలిపింది.

దేశస్వాతంత్ర్య రక్షణకు తీసుకొనే చర్యలకు పంజాబ్ ప్రజలంతా ప్రధానికి మద్దతుగా ఉండగలరని కూడా ఈ తీర్మానంలో హామీ ఇవ్వబడింది.

కాన్పూరు వద్ద నత్రజని ఎరువుల కర్మాగారం

సిద్ధాంతరీత్యా కేంద్రంఆమోదం

న్యూఢిల్లీ, జులై 5

పరిశ్రమల రంగంలో కాన్పూరు వద్ద ఒక నత్రజని ఎరువుల కర్మాగారం ఏర్పాటును గురించిన ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ సంస్థ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం నేడు సిద్ధాంతరీత్యా ఆమోదించింది.

ఈ కర్మాగారంలో ఏటా 2న్నర లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి అవుతాయి.

విదేశీ బ్యాంకుల మండలి నుండి ఈ కర్మాగారానికిఅయ్యే విదేశీద్రవ్యాన్ని ఐ.సి.ఐ సంస్థ సంపాదిస్తుంది.

ఈ ఎరువుల కర్మాగారానికై 25 కోట్లు వ్యయమౌతుందని అంచనా వేస్తున్నారు.

విదేశీ వాణిజ్య వ్యవహారాల పరిశీలనా సంఘం

బరుగురితో కేంద్రం నియామకం

న్యూఢిల్లీ, జులై 5

విదేశీ వాణిజ్యానికి సంబంధించిన కాంట్రాక్టులు, వ్యాపార సంబంధాల వ్యవహారాల్లో అనుసరింపబడుతున్న పద్ధతుల్ని సమీక్షించి పరిశీలించి అభివృద్ధికి తగిన సిఫారసులు చేయాల్సిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వం ఒక పరిశీలనా సంఘాన్ని నియమించింది.

ఈ పరిశీలనా సంఘములో 5 గురు సభ్యులున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు చెందిన శ్రీ మోహన్ గోదీనికి అధ్యక్షుడు. ఎగుమతి దిగుమతుల గ్యారంటీ కార్పొరేషన్ అధ్యక్షులు కార్యదర్శిగా నియమించబడ్డారు.

ఈ సంఘం తమ మొదటి నివేదికను మూడు నెలల్లోగా కేంద్రానికి అందజేయాలి. ఆ తర్వాత అప్పుడప్పుడు తన పరిశీలనాంశాలకు సిఫారసులతో తోడించి ప్రభుత్వానికి తెలుపుతూ ఉండాలి.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ఈనెల 3వ తేదీన నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆర్థికమంత్రి రావు వెంకట్రామారెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎన్. సుబ్బారెడ్డి కూడా వెంట ఉన్నారు.

భారత దేశంలో తయారయిన ప్లాస్టిక్ వస్తువులు

లండన్‌లో ప్రదర్శన

లండన్, జులై 5

భారతదేశంలో తయారయిన ముచ్చటయిన ప్లాస్టిక్ వస్తువులను వివిధ దేశాలవారూ లండన్‌లో చూచే అవకాశం లభించినది. జూన్ 16నుండి 26వరకూ లండన్‌లో జరిగిన ప్లాస్టిక్ వస్తువుల అంతర్జాతీయ ప్రదర్శనలో ప్లెక్సికాన్‌సిల్ ఇండియా విభాగంలో వీటిని చూపించినారు.

ప్లెక్సికాన్సిల్ ఇండియా-ప్లాస్టిక్స్ అండ్ రిలీయిమ్‌ఎక్సుపోర్టు ప్రొమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా-ఉపకార్యదర్శి శ్రీ పెర్నాన్‌డిజ్ ఇట్లా చెప్పినారు: "పది సంవత్సరాలలో ఈ పరిశ్రమ వాణిజ్యం రు 7 లక్షలనుంచి రు 4 కోట్లకు పెరిగినది, లండన్‌లో మొదటిసారి మా ప్రదర్శనకు చాలా చిన్న స్టాండు పరిపోయినది. కిందటి సంవత్సరం మిలాన్‌లో కొంచెం ఎక్కువ స్థలంలో చూపించాము మా పరకులను. ఈ సంవత్సరం ఒలింపియాలో 1,805 చదరపుటడుగులలో ఏర్పాటుయినది మా వస్తువుల ప్రదర్శన.

"మా వస్తువులను చాలామంది కొంటున్నారు. అంతేకాదు. మేలిరకం వస్తువులను ఇండియాఇప్పుడుతయారు చేయగలదని చాలామంది స్వయంగా తెలుసుకొంటున్నారు. కనుక మా ప్రదర్శన ఇక్కడ ఏర్పాటు కావడము చాలా సమంజసమయినది. దేశ పరిశ్రమలలో ఇండియాలో తయారయ్యే వస్తువులతో ఇదివరకే చాలామందికి పరిచయము ఉన్నది. మా దేశంలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిని చూపించే అవకాశం ఇక్కడ మాకు లభించినది.

"ఇండియాలో 3,000 యూనిట్లలో ప్లాస్టిక్ వస్తువులు తయారవుతున్నవి ఇప్పుడు-ఎగుమతి వాణిజ్యం ఎక్కువవుతున్నది.

"ఇప్పటికిలండనే పెద్ద మార్కెటు మా పరకులకు, బ్రిటన్‌నుంచి చాలా యంత్రాలను కొంటున్నాము కనుక ఈ దేశానికి మా ఎగుమతులను ఇంకా ఎక్కువ చెయ్యాలని మా కోరిక."

ప్లాస్టిక్ వస్తువులను తయారు చెయ్యడానికి ఉపయోగపడే యంత్రాలలో కొన్ని ఇండియాలో తయారవుతున్నా, ఇంకా చాలా యంత్రాలను విదేశాలనుంచి తెప్పించుకొనవలసి వస్తున్నదన్నారు ప్లెక్సికాన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పటేల్.

ఇండ్లలో వాడడానికి ఉపయోగపడే సామాన్లనూ, రకరకాల ప్లాస్టిక్ పాత్రలనూ, బాక్సర్లవసరంలేని తొట్టాయిలనూ, తోట పరికరాలనూ, నగలనూ కూడా చూపించినారు భారతీయ విభాగంలో.

—....

నిజామాబాద్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, జులై 5

నిజామాబాదు జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీలో నలుగురు సభ్యులను ప్రభుత్వము నియమించినది, కాని కాలూ కాలనుండి ప్రతినిధులు ఎన్నికకావడం వలన కమిటీ కార్యరూపంలో లేదు. ఈ అవకాశమును పురస్కరించుకొని కార్యదర్శి అధికారము లేని కొన్ని పనులు చేసినారనీ, ఇష్టమువచ్చినట్లు డబ్బు ఖర్చు పెట్టుతూ ఉన్నారనీ ప్రభుత్వం నియమించిన సభ్యులలో ఒకరు మావిలేఖరితో చెప్పారు ఇంతకు పూర్వం కమిటీ ఇదే కార్యదర్శిని సస్పెండ్ చేసినారనీ తెలుస్తున్నది. పూర్వం కమిటీ దాదాపు కొత్తగా శాఖలను పారంభించినది, ప్రభుత్వము తగు చర్య తీసుకొని కమిటీని ఏర్పాటు చేయవలయునని ప్రజలు అభ్యర్థిస్తు ఉన్నారు.

—....

డి. బి. ఆర్. మిల్లు పనివారల యూనియన్

హైదరాబాదు, జులై 5

డి. బి. ఆర్. మిల్లు పనివారల యూనియన్ సర్వసభ్య సమావేశము. యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతన జరిగెను. కొందరు యూనియన్ సభ్యులు యూనియన్ పనులలో ఎక్కువశ్రద్ధ వహించనందున వారిపై మిల్లు యజమానులు చర్యతీసుకొనుటను నిరసించుచూ రెండు వారముల నోటీసు ఇచ్చిన తర్వాత కార్మికులందరు పని మానివేత సమ్మెచేయవలెనని తీర్మానమును దీనిలో ప్రతిపాదించారు. ఎక్కువమంది కార్మికులు ఏ యూనియన్‌లో సభ్యులుగా ఉంటే ఆయూనియన్‌ను మిల్లు యజమానులు గుర్తించవలెనని యొక తీర్మానమునుకూడా ఇందు ప్రతిపాదించారు. వీరి సర్వసభ్య సమావేశములో శాసన సభా సభ్యులు శ్రీయుతులు టి. అంజయ్య యం. యం. హాషిమ్ ప్రసంగించారు.

ఆంధ్ర విశ్వావసు సం॥
ఆషాఢశుద్ధ అష్టమి ప 12-46
హస్త ఉ- 6-48 ప. వ.2-56
మొ. 4-34 వరకు
[శాలివాహనశకము: 15-4-1887]
6-7-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

6 జులై 1965 మంగళవారం

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారం

—o—

ప్రభుత్వరంగములో అయిదవ

ఉక్కుకర్మాగారనిర్మాణము కొరకు అన్ని విధాలా సముచితమైన, లాభప్రదమైన స్థలాన్ని యెంపిక చేయడానికొరకు ఆంగ్లో- అమెరికన్ కాన్సార్టియమ్ నిపుణులు జరిపిన పరిశీలన వివరాలు మొన్న పత్రికలలో ప్రకటితమైనవి. ప్రభుత్వ రంగములో అయిదవ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికొరకు అవసరమైనస్థలాన్ని యెంపికచేయడానికిసాకల్యమైన పరిశీలనజరిపి ఆంగ్లో- అమెరికన్ కాన్సార్టియమ్ నిపుణులు సమర్పించిన నివేదికను కేంద్ర ప్రభుత్వము రెండురోజుల క్రిందట ప్రకటించినది. గోవా, బైలదిల్లా, విశాఖపట్టణము, సేలం, నెవెల్లి, హోస్పేట ప్రాంతాలను అన్ని దృక్కోణాలనుండి వివరముగా పరిశీలించిన తరువాత అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణ నికి విశాఖ పట్టణాన్ని అన్నివిధాలా అనువయిన స్థలముగా ఆంగ్లో-అమెరికన్ కాన్సార్టియమ్ నిపుణులు ఎంపిక చేసినారు. ఉక్కు కర్మాగారని నిర్మాణానికి అవసరమైన సుడి సరుకు, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలు, నీటి వనరులు, ఆయాస్థలాలకున్న కీలక పరిస్థితులు, స్వల్పకాలికముగా దీర్ఘకాలికముగా ఆయా ప్రాంతాలయందు ఉక్కు కర్మాగారాలను నిర్మించడము వలన కలుగగల లాభనష్టాలను తదితర ఆర్థిక సాంకేతికవిషయాలనుమాత్రమే దృష్టిలోనికి తీసుకుని ఆంగ్లో-అమెరికన్ కాన్సార్టియమ్ విశాఖ పట్టణాన్ని అయిదవ ఉక్కు కర్మాగారానికి అనువైన స్థలముగా నిర్ణయించినదని చెప్పవలెను.

అయిదవ ఉక్కు కర్మాగారపు స్థల నిర్ణయము విషయములో ఆంగ్లో- అమెరికన్ కాన్సార్టియమ్ నిపుణులు చేసిన యెంపిక, విశాఖపట్టణానికి అనుకూలముగా కాన్సార్టియమ్‌నిపుణులు వెల్లడించిన సాంకేతిక అభిప్రాయాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అత్యధికమయిన సంతోషాన్ని కలిగించ గలవనడములో సందేహము లేదు. ప్రభుత్వ రంగములో అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణము కొరకు మన రాష్ట్రములోని ఒకప్రాంతాన్ని అనువయిన స్థలముగా కాన్సార్టియమ్ నిపుణులు యెన్నికచేయడము సహజముగానే మనకు సంతోష కారణము కాగలదు. ఈ విషయములో మన పొరుగు రాష్ట్రాలవారికిఅసంతృప్తికలుగవలసిన అవసరము లేదు; మదరాసు, మయిసూరు రాష్ట్రాలతోపోల్చినపుడు మనరాష్ట్రము పారిశ్రామికముగా చాల వెనుకబడి యున్నది. ప్రాంతీయ అసమానతలను తొలగించ వలసిన దృష్ట్యా ఆలోచించినప్పటికిని మనరాష్ట్రానికే అయిదవ ఉక్కు కర్మాగారము లభ్యము కావలసి యుండును. ఆంగ్లో- అమెరికన్ కాన్సార్టియమ్ నిపుణుల నివేదికలోని అంశాలు, వారి నిర్ణయాలు కేవలము సాంకేతికమయినవి, నిష్పక్షపాతమయినవి; అందులో రాజకీయాలు లేవు; అందువలన వారి యెంపికను అందరు యెట్టి వివాదాలు లేకుండా అంగీకరించడము వివేకవంతము కాగలదు.

కాన్సార్టియమ్ నిపుణుల నివేదికను పరిశీలించి కేంద్ర ప్రభుత్వము తుది నిర్ణయము చేయవలసి యున్నది; ఆంగ్లో-అమెరికన్ నిపుణుల సాంకేతిక అభిప్రాయాలకు అనుగుణముగా అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణముకొరకు కేంద్ర ప్రభుత్వము విశాఖ పట్టణమునే అనువయిన స్థలముగా అంగీకరించగలదని ఆశించుచున్నాము. అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణము విషయములో కేంద్ర ప్రభుత్వము స్థలాన్ని గురించి చేయనున్న నిర్ణయము మొదటిమెట్టు అన్నమాట; తరువాత తిరిగి ప్రాజెక్టు రిపోర్టు తయారు కావలసి యుండును; ఉక్కు కర్మాగార నిర్మాణము విషయములో ఒప్పందము జరగవలసి యుండును. ఈ మెట్లన్నిటిని దాటడములో కొన్ని అవరోధాలు యెదురయ్యెడి అవకాశాలున్నవి; నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలములో కొత్త ఉక్కు కర్మాగారాలను నిర్మించవలసిన అవసరము లేదను అభిప్రాయాన్ని ప్రణాళికా సంఘము వ్యక్తము చేయుచున్నట్లు పత్రిక వార్తలు తెలుపుచున్నవి. ఇదే అభిప్రాయము గనుక అంగీకరించ బడినచో అయిదవ ఉక్కు కర్మాగారపు నిర్మాణములో విపరీతమయిన జాప్యము కలుగగల ప్రమాదమున్నది. విశాఖ పట్టణములోనే అయిదవ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వము అంగీకరించగలదని, అంగీకరించిన వెంటనే బొకారో నిర్మాణముతో పాటు విశాఖ పట్టణము ఉక్కు కర్మాగారపు నిర్మాణము ప్రారంభముకాగలదని విశ్వసించు చున్నాము.

చెట్లనుచంపే రసాయనము

లండన్, జులై 5

చెట్లను చంపడానికి, లేదా సన్నగా పెరిగేట్టు చెయ్యడానికి, లేదా చెట్టులో అనవసర భాగాలను నిర్మూలించడానికి ఉపయోగపడే కొత్త రసాయనాన్ని బ్రిటన్‌లో ఒకసంస్థ రూపొందించినది. డీజిల్‌నూనెతో తయారయ్యే ఇట్టి రసాయనాలన్నింటికంటే కాగావనిచేసే మందిది. పూతగా లేదా ఇంజెక్షన్‌పద్ధతిలో ఉపయోగించవచ్చు దీనిని. లేహ్యమువలె ఉంటుంది. చెట్టు పెరుగుదలను అదుపులోపెట్టే రసాయనాలంటివి లేహ్యంలో, కాకపోతే ఇంకా కొన్ని రసాయనాలను దీనిలో కలుపుకొనవచ్చు.

....—

కచ్ ఒప్పందం వివేక వంతమైనది

జమయత్ ఉలేమా కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 5

కచ్ కాదువ ప్రాంతంపై జరిగిన భారత్-పాక్ ఒప్పందం వివేకంతో కూడుకున్న చర్య అని జమయత్ ఉలేమాయె హింద్ ప్రధాన కార్యదర్శి మౌలానాఅసద్ మదానీ వ్యాఖ్యానించారు.

పాక్-భారత్‌లు అనవసర విషయాల మీద ఘర్షణ పడకుండా ఉభయ దేశాల ప్రజా సంక్షేమానికై పరస్పర అవగాహనతో కృషి చేయడం అవసరమని ఆయన అన్నారు.

వివాదాస్పదమైన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొని భారత దేశం తన బృహత్ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని, అది శాంతియుత వాతావరణంలోనే సాధ్యమవుతుందని శ్రీమదానీఅన్నారు.

సమాజవికాస కార్యక్రమం ద్వారా వ్యవసాయ పురోభివృద్ధి కృషి

పశ్చిమ బెంగాల్ సాధించిన ప్రగతి

న్యూఢిల్లీ, జులై 5

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 1947 ఆగస్టు 15న అవతరించింది. అవిభక్త బెంగాల్ రాష్ట్రంలోని ఐదింట రెండువంతుల కంటె కొంచెం తక్కువ భూభాగం అంతకంటె కొంచెం ఎక్కువ జనాభాలో, ఈ కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తర్వాత, కూచ్ బీహార్, చందనగర్‌లను పూర్తిగానూ, బీహారు రాష్ట్రానికి చెందిన పూర్ణియా జిల్లాలోని పురులియా, కిషన్‌గంజ్ సబ్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలను ఈ రాష్ట్రంలో చేర్చారు. ఫలితంగా రాష్ట్రం జనాభా 4 కోట్లకు పెరిగింది ఈ రాష్ట్రావతరణ సమయంలో దీని జనాభా 2న్నర కోట్లు. కాగా పశ్చిమ బెంగాల్ జనాభా భారత దేశ జనాభాలో నూటికి 8 వంతులు, భారత భూభాగం విస్తీర్ణంలో ఈ రాష్ట్రపు విస్తీర్ణం నూటికి 3 వంతుల కంటె కొంచెం ఎక్కువ. పోతే జనాభా సాంద్రత చదరపు మైలుకు 1032 మంది.

తూర్పు పాకిస్తాన్ నుంచి భారీ ఎత్తున వలస వచ్చిన శరణార్థులందరూ వ్యవసాయ కుటుంబాలకు చెందినవారు. వారందరూ మంచి రైతులు, అయితే ఈ రాష్ట్రంలోని నుంచి భూములన్నీ అప్పటికే సాగులో వున్నందున, వారు చేసుకుని సేద్యం చేసుకోవల్సిన భూములను ఈ శరణార్థులకు యిచ్చారు. ఈ రాష్ట్రంలో ఆహార పంటలు, వ్యాపార పంటలు పండుతున్న భూమి యొక్క శాతం భారత దేశంలోనేగాక ప్రపంచం మొత్తం మీదే హెచ్చుగా వుంది. మన దేశం మొత్తంలో సాగులోవున్న భూమి దేశ-విస్తీర్ణంలో సగటున నూటికి 44.6 వంతులు, పశ్చిమ బెంగాలులో సాగులోవున్న భూమి ఆ రాష్ట్రం మొత్తం భూమిలో నూటికి 62 వంతులు. ఈ రాష్ట్రపు జనాభా సాంద్రత హెచ్చుగా వున్నందువా, సాగులో వున్న భూమి విస్తీర్ణం కూడ హెచ్చు శాతంలో వుండడం వల్లా, ఇతర రాష్ట్రాలతో నిర్ణయించడానికి ఈ వ్యవసాయ ప్లానింగు పద్ధతి తోడ్పడుతుంది. ఈ కార్యక్రమం అమలు జరిపిన తొలి సంవత్సరంలో, అంటే 1952-53లో 1500 వ్యవసాయ ప్రణాళికలను రూపొందించడం జరిగింది. 1963-64లో వాటి సంఖ్య 45,848కు పెరిగింది. 1964-65లో ఆ సంఖ్య 73,000కు పెరిగింది.

వ్యవసాయ ప్రణాళికలను రూపొందించడంతో పాటు, రసాయనిక ఎరువులు, విత్తనాలు, పంటచేల రక్షణ పరికరాలు, మేలురకం వ్యవసాయ పనిముట్లు, పరపతి సౌకర్యాలూ కల్పించబడ్డాయి. 1964-65లో, 85,000 టన్నుల రసాయనిక ఎరువులు పంపిణీ చేయబడ్డాయి.

భూములను సారవంతం చేయడానికి చవుకగా లభించే పచ్చి ఎరువు కూడ వాడుక చేశారు. 1964-65లో 10,000 మణుగుల విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. అంతకుముందు సంవత్సరం వెయ్యి మణుగుల విత్తనాలు పంపిణీ చేశారు. 50,000 ఎకరాలలో పచ్చి ఎరువు వేశారు. 1965-66లో 80,000 మణుగుల విత్తనాలను పంపిణీ చేయనున్నారు.

1963-64లో రైతులకు తొలిసారిగా నూటికి 50 వంతుల సబ్సిడీలో 3,500 మేలురకం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. 1964-65లో 5,800 మేలురకం పనిముట్లు పంపిణీ చేశారు.

నేలను పరీక్షించే ఒక కేంద్రాన్ని ఈ జిల్లాలో నెలకొల్పాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది ప్రాథమిక పరపతి సంఘాల సంఖ్య 1961-62లో 1254 కాగా, 1963-64లో 1274కు పెరిగింది. వాటి సభ్యుల సంఖ్య 79000 నుంచి 85,000కూ, వాటా మూలధనం రూ. 22.58 లక్షల నుంచి రూ 28.92 లక్షలకూ పెరిగాయి. ఈ సంఘాలు మంజూరు చేసిన ఋణాల మొత్తం 1961-62లో రూ 95.68 లక్షలు కాగా, 1963లో రూ 118 లక్షలకు పెరిగింది. వస్తు రూపంలో యిచ్చిన ఋణాల మొత్తం యొక్క శాతం 1962-63లో నూటికి 9 వంతులు కాగా, 1963-64లో నూటికి 20 వంతులకు పెరిగింది.

ప్రాథమిక మార్కెటింగు సంఘాల సంఖ్య మాత్రం మారలేదు. అవి 24 వున్నాయి. అయితే వాటి సభ్యుల సంఖ్య 9,908 నుంచి 10,848కి, వాటా మూలధనం రూ 4.91 లక్షల నుంచి రూ 5.28 లక్షలకూ పెరిగింది. ఈ సంఘాల సేకరణ, పంపిణీ కార్యకలాపాలను మాత్రం నిర్వహిస్తాయి.

మెమారిలో ఆధునిక పద్ధతులలో పనిచేసే ఒక బియ్యపు ఫ్యాక్టరీని నెలకొల్పనున్నారు. సహకార పద్ధతులలో రెండు బియ్యపు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి అనుమతి లభించింది. ఈ జిల్లాలో అట్టి మరో 5 బియ్యపు మరలను నెలకొల్పడానికి పరిశీలనలు జరుగుతున్నాయి.

—....

మొలాసెస్‌టాపియోకా నుండి కోళ్లకు ఆహారం తయారీ

రెండు ప్రాజెక్టులకు ఆమోదం

న్యూఢిల్లీ, జులై 5

పరిశ్రమల నుండి లభించే మొలాసెస్ టాపియోకాలాంటి పదార్థాలను కోళ్లకు ఆహారాన్ని తయారు చేయడంలో ఉపయోగించే విషయమై రెండు పరిశోధక ప్రాజెక్టుల నిర్వహణకు ఐ. సి. యే. ఆర్. లోర్డు నిధారను చేసినది.

పూల్ వ్యాధి పోకనివ్వని వర్షినియా పొగాకు ఎగుమతి చేయబడే ఇతర పొగాకు రకాలు మద్రాస్ మైసూర్ గుజరాత్ ఆంధ్ర ప్రదేశ్‌లో పండించుటకు వ్యవసాయ అభివృద్ధి మరియు మార్కెటింగ్ సంస్థ చేసిన ప్రయోగాలు లాభసాటిగా నిరూపితమైనాయి.

వేరుపెసర విత్తులో విప్పగింజల పిండి కలుపడం వల్ల కోళ్లు ఈ ఆహారాన్ని తిని చనిపోతున్నాయి. అందువల్ల ఈ కలతని కనుగోనేందుకు సామాన్య పద్ధతి ఒకటికనిపెట్టబడినది. ఎక్కువ గుడ్లు పెట్టే కోళ్లు జాతుల కనుగొనేందుకు గూడా క్రొత్త పద్ధతి ఒకటి కనుగొనబడినది.

—....

ఉక్కుఫ్యాక్టరీతోపాటు ఇతర పరిశ్రమలు

విశాఖ పట్టణం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాదు, జులై 5

ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎ. యస్. రాజగోపాల్ మన దేశంలో 5వ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించుటకు విశాఖ పట్టణాన్ని స్థలం కంటెఅనువయినదని ఆంగ్లో-అమెరికన్ నిపుణులు సిఫార్సు చేయడాన్ని అభినందించారు. ఈ క్రొత్త అవకాశమును పురస్కరించుకొని ఇంతకు పూర్వము పరిశ్రమలలో కృషి చేయనివారు ఇప్పుడు విశాఖ పట్నం పరిసర ప్రదేశములలో పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చునని ఆశన అన్నారు.

ఆంగ్లో-అమెరికన్ నిపుణులనిపార్సు చాల ఆహ్లాదకరమైనదని, ఈ నిర్ణయం వలన ఈ కార్యక్రమమునకు వెచ్చింపవలసిన వ్యయములో 110 మిలియన్ల రూపాయలు మిగులునని, పారిశ్రామికంగా మన రాష్ట్రము ఇతర రాష్ట్రములతో తులతూగుటకు కొంతవరకు దోహదకారి కాగలదనిఆయనఅన్నారు. కేంద్ర ప్రభుత్వము ఈకార్యక్రమ విషయములో సత్వరమే చర్యతీసికొనవలెనంటూ, ఈరాష్ట్రములోని వ్యాపారస్థులు, పరిశ్రమల యజమానులు ఈ కార్యక్రమము జయప్రదముగా జరుగుటలో తగు సహకారమివ్వగలరని తెలిపారు

....—

బెల్ గ్రేడ్‌లో భారత పరిశ్రమల ప్రదర్శనం

బెల్ గ్రేడ్, జులై 5

ఇక్కడ నిన్న బెల్ గ్రేడ్ ఫేర్ గ్రౌండ్స్‌లో భారత జాతీయ ప్రదర్శనానికి యుగోస్లావియా విదేశ వాణిజ్య మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

యుగోస్లావియాలో ప్రతి వసంతకాలంలో ఏటేటా యుగోస్లావియా అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శనంలో భారత దేశం పాల్గొంటూ వుంది. ఈసారి భారత దేశం మొదటి సారిగా తన ప్రత్యేక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. బెల్ గ్రేడ్ లో వున్న శాశ్వత ప్రదర్శనం హాలులో ఈ భారత ప్రదర్శనం 15 రోజులపాటు జరుగుతుంది. 10 లక్షల మంది ప్రేక్షకులు రావచ్చునని అంచనా వేశారు.

భారత దేశంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని ప్రతిబింబించే ఈ ప్రదర్శనం ద్వారా విదేశాలతో ప్రత్యేక యుగోస్లావియాతో ఏ పరిశ్రమలలో సంబంధాలు ఏర్పర్చుకోవచ్చునో ప్రత్యేకంగా ఇది చూపెడుతుంది.

అంగారకగ్రహం ఫొటోలు

మేరినర్ ఉపగ్రహం పంపగలదని శాస్త్రజ్ఞుల ఆశాభావం

న్యూయార్క్, జులై 5

అంగారక గ్రహానికి ప్రయాణముచేస్తున్న అమెరికన్ మేరినర్ వ్యోమనౌక ఇంకా రెండు వారాలలో-అంటే జూలై 14వ తేదీన ఆ గ్రహాన్ని చేరవలసిఉన్నది.

అంతా సవ్యంగా జరిగేటట్లయితే, ఏడుమాసాలుగా ప్రయాణంచేస్తున్న ఈ వ్యోమనౌక అరోజున ఆ ఎర్రని గ్రహంతాలూకు సమీప చిత్రాలను తీసి భూమికి ప్రసారంచేస్తుంది. అంగారకగ్రహములో జీవకోటి ఉండవచ్చుననిఅనుమానం.

మేరినర్ ప్రాజెక్టుమేనేజరు డాన్ స్మిడెలీ మెన్, దాన్ని డిజైనుచేసిన, నిర్మించిన, ప్రయోగించిన, దాని మార్గాన్ని, ఉనికిని కనిపెడుతున్న యావన్మంది దాని విజయముకోసం ఎదురుచూస్తున్నారు. 1965లో గొప్ప వ్యోమ విజయంగా పరిగణించబడవలసిన మేరినర్ యాత్ర చివరి నిమిషంలోనైనా, ఎంతస్వల్పమైన చిక్కువచ్చినా విఫలమయ్యే అవకాశము ఉన్నది.

అంగారకగ్రహం సమీపచిత్రాలను సాధించటమంటే, ఖగోళ శాస్త్రంలో ఒక మహావిజయం సాధించినట్లే.మూడు వందలసంవత్సరాలవాడు తొలిసారిగా గెలీలియా తన తొలి టెలిస్కోపులో చంద్రుణ్ణి చూచిన దానికంటే యిది పెద్ద విజయమవుతుంది.

అంగారకగ్రహంలో కొన్ని మైళ్ళ ప్రాంతాలు కనపడే ఈ చిత్రాలు భూమినుంచి అతిశక్తిమంతమైన టెలిస్కోపునుంచి తీసే ఫొటోలకంటె 100 మొదలు 200 రెట్లు స్పష్టంగా కనబడతాయి. ఇంత బాగాఉండే ఫొటోలను సాధించినప్పటికీ "అంగారక గ్రహములో జీవకోటి ఉన్నదా?" అన్న ప్రశ్నకుఏటిలోపూర్తి జవాబుదొరకదు

అంగారకులోని "కాల్వల" నుగురించి మరికొంత తెలుసుకోటానికి ఈ ఫొటోలు ఉపయోగపడవచ్చు. ఈరేఖలను 19వ శతాబ్ది ఖగోళ శాస్త్రజ్ఞులు అంగారక లోకంలో తెలివిగలవారు ఉండి, వారు నిర్మించుకొన్న సేద్యపు నీటికాలువలు అయిఉండవచ్చునని ఊహించారు. అయితే ఇప్పటి ఖగోళ శాస్త్రజ్ఞులు ఆ రేఖలను ఆ గ్రహం చల్లబడినప్పుడు ఏర్పడిన పగుళ్ళుగా గుర్తిస్తున్నారు.

ఇంకా ఆగ్రహంలో నల్లగానూ, తెల్లగానూ కనపడే మచ్చలను గురించి కూడా ఈ ఫొటోలద్వారా కొత్త సంగతులు తెలుసుకోవచ్చు.ఆ మచ్చలు అంగారక గ్రహంలోని చెట్లు చేమలు అయిఉండవచ్చునని ఊహించబడుతున్నవి. ఆ గ్రహంలోని ఎడారులు, ఎడారులు కాని ప్రాంతాల మధ్యగల వ్యత్యాసాన్నికూడా ఈ ఫొటోలద్వారా తెలుసుకోవచ్చు. (అంగారకగ్రహంలో అధికభాగం నుడి గాలువులలో కూడిన ఎడారి అని కొందరి భావం).

మెరినర్ ఉపగ్రహం అంగారక గ్రహాన్ని దాటిపోయేటప్పుడు దాని రేడియో సంకేతాలు అంగారకుని వాతావరణంలోకి చొచ్చుకపోయి దానివాతావరణ లక్షణాలను, అంటే అందులో తేమఉన్నది, లేనిదీ తెలపగలవు. అట్టి సమాచారంద్వారా ఆ గ్రహంలో జీవకోటి ఉనికినిగురించి తెలుసుకోవచ్చు.

మెరినర్ ఎంతోదూరంలో ఉన్నది కాబట్టి - ఒకవేళ ఇది అంగారక గ్రహం ఫొటోలను పంపేటట్లయితే- అని చాలా చిన్నదిగా ఉంటాయి.ఒక్క నిమిషానికి లోపు వ్యవధిలో తీసే ఫొటో భూమికి ప్రసారం కావటానికి ఎనిమిదిగంటల వ్యవధి పడుతుంది. మెరినర్ ఒక్కొక్క సెకనుకు 8 1/8 బిట్లు సమాచారాన్నిమాత్రమే పంపగలదు ఒక్కొక్కబిట్టు ఒక్కొక్క సమాచారానికి సంబంధించి ఉంటుంది.

ప్రతి ఫొటోకి 40,000 చుక్కలు లేక ఎలిమెంట్లు ఉంటాయి. ఒక్కొక్క ఎలిమెంటులో ఆరు బిట్లు సమాచారం ఉంటుంది. ఒక్కొక్క ఎలిమెంటు తెలుపు మొదలు నలుపుదాకా 64 రంగులు కలిగిఉంటుంది.

అంతదూరంనుంచి భూమికి ప్రసారము చేయటానికి అంతకాలం పడుతుంది కాబట్టి ఒకే ఫొటోభాగాలను రెండు భూతలకేంద్రాలు అందుకొంటాయి. ఫొటోలుతీసి పంపటానికి ప్రారంభించే సమయంలో మేరినర్ దక్షిణార్ధగోళాలోని జోహాన్స్‌బర్గు భూతల కేంద్రంపైగా ఉంది. ఒక ఫొటోను ప్రసారం చేయటం పూర్తి అయ్యేటప్పటికి అది కాలిఫోర్నియాలోని గోల్డ్‌స్టోన్ లేబరేటరీ మీదికి రావచ్చు.

....—

శ్రీ బి. వి. గురుమూర్తి

హైదరాబాదు, జులై 5

కార్మిక, రవాణా, సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తూర్పు గోదావరి జిల్లాలో ఈనెల 6 మొదలు 9వరకు పర్యటింపనుండిరి. వీరి ఈ కార్యక్రమము రద్దు అయినట్లు ప్రకటింపబడినది.

వ్యవసాయాభివృద్ధికి ముధోళ గ్రామ రైతులు చూపిన దారి

ముధోళ, (మైసూరు) - జులై 5

మైసూరు రాష్ట్రంలో ముధోళఅనే గ్రామ రయితులు బహుళ ప్రయోజనకారి అయిన ఒక వ్యవసాయ ప్రయోగం జరిపిన కారణంగా ఆ ఊరిపేరు భారత వ్యవసాయ రంగములో మంచి పేరు తెచ్చుకొన్నది.

ఆ రైతులు కలిసి చేసిన కృషి ఇందుకు దోహదమిచ్చింది. దీనిఫలితంగా అక్కడ మొక్కజొన్న పంట పంటల్లో కెల్లా రాజు అయింది.

ఒకప్పుడు అక్కడ మొక్కజొన్న ఎకరాకు మూడు నుంచి అయిదు కింటాళ్ళ రాలుబడి మాత్రమే ఉండేది. పైగా పంట తరచు చీడలకు గురిఅవుతుండేది. అందుచేత మొక్కజొన్న పండించాలనే ఉత్సాహం అక్కడి రైతులలో ఉండేది కాదు. ఇప్పుడు మిశ్రమ జాతి (హైబ్రిడ్) మొక్కజొన్న చేయటంవల్ల దాన్యం రాలుబడి పది రెట్లు పెరిగింది.

వి. ఎం. లక్ష్మి, ఎస్. ఇ. చౌదరి అనే ఇద్దరు ముధోళ రైతులు యిటీవల భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడుతూ, మిశ్రమజాతి మొక్కజొన్న చేయటంవల్లనూ, ఆధునిక సేద్యపు పద్ధతులు అవలంబించటము వల్లనూ, ఆ ప్రాంతంలో పంట వాల్లు రెట్లు - అంటే ఎకరాకు 42 క్వింటాళ్ల వరకూ పెంచటం ఎలా సాధ్యమైందో చెప్పారు.

ముధోళ ప్రయోగ విజయాన్ని గురించి వ్యవసాయ శాఖ శాస్త్రీయ కార్యదర్శి డా॥ ఎం. ఎస్. రాంధ్వా వ్యాఖ్యానిస్తూ "మీరు చాలా మంచి పని చేశారు. అందుకు మిమ్మల్ని, ఈ విషయంలో కొంతవరకు బాధ్యులైన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు. ఎస్. ఏ ఐ. డి.)వారినీ అభినందిస్తున్నాను" అన్నారు.

ఈ రైతులతోపాటు, ముధోళవ్యవసాయాభివృద్ధికి సలహాలివ్వటములో ముఖ్య భూమిక నిర్వహించిన ఇండియాలోని యు. ఎస్. ఏ. ఐ. డి. సంస్థశాఖాలూకు అధికారులు, నిపుణులు ఉన్నారు.

యు. ఎస్. ఏ. ఐ. డి. వ్యవసాయ విభాగం ముఖ్యాధికారి రేజ్ జాన్సన్ "ఈ కార్యం సాధించగలిగింది భారత గ్రామీణ వాయకత్వమే"అనిచెప్పారు. ఈయన కూడా ఈ సమావేశములో పాల్గొన్నారు.

ముధోళ ప్రాంతములో మిశ్రమ జాతి మొక్కజొన్నతో పాటు భూమి చదును చేయటం, మురుగు పారుదల సౌకర్యాలు (కాంటూరు సేద్యపువిధానం ద్వారా), యెరువుల సద్వినియోగం, భూమి పరీక్ష, క్రిమి సంహారక ఔషధాలు చల్లటం, వంటి పనులు కూడా ఈకార్యక్రమంలో ఉన్నాయి.

ఈ పథకం కింద 30 గ్రామాలు, 30,0 ఎకరాల పైచిలుకు భూమి ఉన్నది. ఈ పథకం ప్రభావం 300 గ్రామాల మీద పని చేసింది

శ్రీ లక్ష్మి, శ్రీ చౌదరి ముధోళ కర్షక సంఘంలో సభ్యులు. ఈ ప్రయోగాలు సంఘం బయటనుంచి వచ్చేకొత్త ఆలోచనలను ఫలప్రదంగా వినియోగించుకోవచ్చునని ఋజువు చేసింది. అయితే ప్రజలు ఉత్సాహంతో పట్టుదలగా బాగా పనిచేసినప్పుడే అట్టి ఆలోచనలు ఉపయోగపడతాయి.

1961 లో యు. ఎస్. ఏ ఐ. డి. సాంకేతిక నిపుణుడు జార్జి నీరిమ్ కెళగాన్ జిల్లాలో ఒక ప్రభుత్వ వ్యవసాయ

మైసూరునుండి గోవాకు విద్యుచ్ఛక్తి సరఫరా

మైసూరుముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

మార్గోవా, జులై 5

కోయ్‌నుండి 500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తీసుకొని ఇక్కడికి సరఫరా చేసే 88 కెవి హైడల్ పవర్ సప్లయి లైనుకు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింప్ప నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా వీరుమాట్లాడుతూ ఈ విద్యుచ్ఛక్తి సరఫరా చిన్నపూర్వకమైనదని మైసూరు ఇంకా అధికంగా గోవాకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేస్తుందని అన్నారు.

గోవా ఆర్థికాభివృద్ధికి పూర్తి తోడ్పాటు అవసరపడుతుందని ఒక్క గోవా యేకాదు రాజస్థాన్ బిహార్ పంజాబ్ లాంటి దేశపు అన్నిభాగాలు మనవేనని మనమంతా భారతీయులమని దేశమంతా అభివృద్ధి చెందాలని నిజలింగప్ప అన్నారు. రాష్ట్రాల పరస్పరం తోడ్పడు తోవాలన్నారు.

మైసూరుకు మిగులుగావిద్యుచ్ఛక్తి ఉంటే మద్రాసు మధ్యప్రదేశ్ మహారాష్ట్ర మొదలగు వానికి విద్యుత్తును సరఫరా చేయగలదన్నారు.

స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్

ఉడ్ - వర్కింగ్ మెషినిస్టు-కమ్-డిమాన్‌స్ట్రేటర్ కావలెను

ఖాయమైన పదవి లభించే యెడల షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు రిజర్వేషన్ లేనియెడల రిజర్వుఖాతాలుగా భావించబడును. వేతనం: రు. 180-5-160-8-200-ఇబి-8-256-ఇబి-8-280-10-300 యోగ్యతలు: (ఎ) గుర్తించబడిన యూనివర్సిటీ లేక బోర్డునుండి ఎస్ఎస్ఎల్‌సి లేక సమానమైన పరీక్ష (బి) వడ్రంగపు వృత్తిలో సర్టిఫికెట్ కోర్సు (సి) అధునాతనమైన మెషినరీ, పరికరములతో ప్రముఖమైన ఉడ్ - వర్కుషాప్‌లో కనీసం ఒకసంవత్సరకాలం ప్రాక్టికల్ అనుభవం కలిగియుండవలెను. (డి) బ్లూ ప్రింట్స్ చదువుట మరియు పాటరన్ తయారీ విజ్ఞానం వుండవలెను. వయస్సు: 18 నుండి 30 సం. లోపు నిబంధనల ప్రకారం షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు మరియు కాందిశీకులఅభ్యర్థులకుసడలింపుగలదు. ఇతర విధంగా మంచి యోగ్యతలు గలిగిన అభ్యర్థులకు నియామకపు అధికారి విచక్షణతో వయస్సు యోగ్యతలు సడలింపబడును. సెర్టిఫికెట్లు రూఢిపరచు శాంపిల్ జత పరుస్తూ దిగువ నుదాహరించిన వివరములతో తెల్లకాగితంపైన దరఖాస్తులు పూర్తిచేసి డైరెక్టర్ స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్, ఆంధ్రప్రదేశ్, 79 అజమాబాద్ హైదరాబాద్-20 అడ్రసుకు 15-7-65 లోపు అందజేయవలెను.

(1) పూర్తి పేరు (2) ఖాయమైన ఇంటి అడ్రసు (జిల్లా, రాష్ట్రముతో) (3) ప్రస్తుతపు పోస్టల్ అడ్రసు (జిల్లా రాష్ట్రముతో) (4) పుట్టిన తేది (5) ప్రతి పరీక్షలోను తీసుకొన్న సబ్జెక్టులు పొందిన దినిజన్లు ప్యాసయిన పరీక్షలతోనవో విద్యా, సాంకేతిక యోగ్యతలు (6) పనిచేసిన కంపెనీలు, సంస్థలు, నిర్వహించిన పదవి స్వరూపం, సర్వీసు కాలము (7) అభ్యర్థి షెడ్యూల్డుజాతి/తరగతికి చెందేయెడల జాతికాలో డాక్యుమెంటరీ సాక్ష్యం ద్వారా పంపించవలెను.

ప్రభుత్వోద్యోగులు తమ అధికార్ల ద్వారా దరఖాస్తులు పంపవలెను. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపైన ప్రకటించే ప్రవేశమునకు ఇంటర్వ్యూకు హాజరుకావలెను. షెడ్యూల్డు తరగతులు/జాతులకు చెందిన అభ్యర్థులు ఆయా జాతులకు చెందినట్లు రూఢిపరుచుచు కాంపిటెంట్ అధికారి నుండి సర్టిఫికెట్ పంపుటనుబట్టి ప్రతి మార్గము 50 మైళ్ళకు తక్కువలేనట్టి ప్రయాణాన్నిబట్టి, తక్కువ మార్గం ద్వారా ప్యాసింజర్ రైలు ద్వారా మూడవ తరగతి సింగిల్ ఛార్జీ మంజూరీ చేయబడును.

DA-22(40)/65

ఫోన్: నెం. 870 గ్రామ్స్ "మెడికల్"

కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్ (ఆం.ప్ర)

ప్రకటన

యూనివర్సిటి లెటర్ నెం. 4056/L-942/65/ACAD తేది 30-6-1965 దృష్ట్యా, ఇంటిగ్రేటెడ్ ఎమ్ బి బి ఎస్ కోర్సు సెషన్ 1965-66 (దిగువ పేర్కొన్న)లో ప్రవేశమునకై ప్రాస్పెక్టస్ పేజి నెం. 2 లోని క్లాజు నెం. 4 (ii) a, b తీసివేయనైనది.

(ii) సంవత్సరం ఇంటిగ్రేటెడ్) ఎమ్ బి బి ఎస్ కోర్సు (క్వాలిఫైడ్ ఖాళీలు.) } తీసివేయబడినది

(ఎ) ఢిల్లీ యూనివర్సిటి ప్రిమెడికల్ పరీక్ష ప్యాసు లేక

(బి) దానికి సమానమైనట్టి ఉస్మానియా యూనివర్సిటిచే గుర్తించబడిన పరీక్షలో ప్యాసు.

ఇన్‌ఛార్జి/ప్రిన్సిపాల్.



హైదరాబాద్-ఎ

బుధవారం జులై 7

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తిపాటలు), 7-30 శామాశాస్త్రబహ్మణ్యం, 7-45 ఎఫ్.పి. పావర్: తుమీ, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం: పి. సావిత్రిదేవి, 8-30 మండా బలరామశర్మ: వేణువు, 9-00 ప్రసారసమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ), 12-05 ప్రసారసమాప్తి. 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజము. 1-30 మ్యూజిక్ ఖటూన్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ ప్రోగ్రాములకు, 2-10 ఉ-వా, 2-20 బిస్మిల్లాఖాన్: శహనాయ్, 2-30 ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 చిత్రకదంబము, 8-00 నాటిక (మద్రాసునుండి రిలే), 8-30 రవీంద్రసంగీత్ (హిందీ), 8-45 ఈమాసపుపాట, 8-50 విరామసంగీతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 ఎఫ్. సి. పావర్: తుమీ, 10-00 నవరస్ ఉర్దూలో కార్యక్రమం 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసారసమాప్తి. 8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ: 11-45 పి. కుప్పస్వామి: వయొలిన్, 12-05 ప్రసార సమాప్తి. 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-30 శామాశాస్త్రబహ్మణ్యం. 1-40 హైదరాబాద్ ఎ వలె, 2-01 శామాశాస్త్రబహ్మణ్యం. 2-30 ప్రసారసమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 సుబర్ధ సంగీతం, 8-45 హైదరాబాదు ఎ వలె, 9-15 తెప్పలోడగ్గ వార్తలు, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 మండా బలరామశర్మ: వేణువు, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం 7-30 ఎస్. వి. గోవిందాచార్యులు, 8-00 అం-వా, 8-15 లలితసంగీతము (హైదరాబాదు నుండి రిలే), 8-30 హైదరాబాద్ వలె. 9-00 ప్రసారసమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాదు నుండి రిలే). 1-30 లలితసంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాదునుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరసవినోదిని, 7-45 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష, 7-55 విరామసంగీతం, 8-00 నాటిక (మద్రాసునుండి రిలే). 8-30 ఫిల్మ్ సంగీతం, 8-45 వాద్యబృందం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామసంగీతం, 9-30 (ఢిల్లీనుండి రిలే), 9-45 లలిత సంగీతము, 10-00 ఎస్. వి. గోవిందాచార్యులు, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

బొంబాయిలో 75 మంది జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

కచ్ ఒప్పందం వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా

బొంబాయి, జులై 5

నిన్న ఇక్కడ శాంతి సముద్ర తీరంపై కచ్ ఒప్పందం వ్యతిరేక దినం జరిపిన ముగ్గురు స్త్రీలతోపాటు 75 మంది జనసంఘ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. ఉద్రేగంపులు వగయిరా జరుప గూడదని పోలీసులు జారీచేసిన నిషేధాజ్ఞల దృష్ట్యా ఈ అరెస్టు జరిగింది కాని తర్వాత వారి నందరిని విడుదల చేశారు.

జనసంఘ ఏర్పాటు చేసిన వ్యతిరేక ప్రదర్శనంలో 850 మంది పాల్గొన్నారు. వారు చౌపాటిగుండా రాజభవనకు వెళ్ళి, గవర్నర్ తిరిగి రాగానే కచ్ ఒప్పందాన్ని నిరసిస్తూ తాము రూపొందించిన విజ్ఞాపన పత్రాన్ని అందించాలనే ఉద్దేశంతో ఊరేగింపుగా వెళ్ళామని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ అరెస్టు చేయబడిన వారిలో స్థానిక జనసంఘ నాయకులు కూడా వున్నారు.

.....

ప్రభుత్వ దళాల దాడి ఫలితంగా 90 మంది వియత్‌కాంగ్ గెరిల్లాల మృతి

సైగాన్, జులై 5

దక్షిణ వియత్నాంలోని దక్షిణ భూభాగంలో నిన్న ప్రభుత్వ సైనిక దళాలు, అమెరికన్ సలహా దారులు జరిపిన దాడి ఫలితంగా 90 మంది వియత్‌కాంగ్ గెరిల్లాలు మరణించారు. ఈ దాడిలో రెండు దళాలమధ్య తీవ్ర పోరాటం జరిగింది. సైగాన్ దగ్గిరవున్న అమెరికన్ విమానాశ్రయంపై గెరిల్లాలు మెరుపుదాడి జరుపుతారని ఇంతకుపూర్వం అనుకొన్నారు. కాని అలాంటి దాడి జరుగలేదు.

ఆ విమానాశ్రయంపై రక్షణ దళాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భములో దాడి జరిగితే అగౌరవంగా వుంటుందని అమెరికన్ దళాలుమాత్రం జాగ్రత్త పడ్డాయి.

మొన్న జరిగిన సంఘర్షణలో ఒక అమెరికన్ సైనికుడు చనిపోయాడు. వియత్‌కాంగ్ దళాలపై దాడిచేసి కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని వివరాలు తెల్పుతున్నాయి.

——

నల్గురు భారతీయ విద్యార్థులపై దాడి

బాటన్‌రోగ్ (లూసియానా), జులై 5

లూసియానా విశ్వవిద్యాలయంలో చేరి నల్గురు భారత విద్యార్థుల సిగ్గోలుగా భావించి ఇక్కడి వర్గ విద్వేషకులు దాడి చేశారు. ఈ నల్గురిలో ముఖంపై బాగా గాయాలు తగిలిన వార్తలు, 9-30 హైదరాబాదు ఎవలె, 9-45 మండా బలరామశర్మ: వేణువు, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విలేఖరుల బాధ్యతలు, విధులు

మద్రాసు మెయిలుసంపాదకుని వివరణ

హైదరాబాదు, జులై 5

మద్రాసు మెయిల్ పత్రిక ఎడిటర్ శ్రీ వి. పి. పి. రాజన్ నిన్న ఇక్కడ హైదరాబాదు పత్రికా విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ పత్రికా విలేఖరి ఎల్లప్పుడూ తనపత్రికా విధానముతో ఏకీభవించవలెనాని వేరెవ్వరి భావములు లేక విధానములకు ప్రాతినిధ్యం వహించరాదని తమ అభిప్రాయమును వెల్లడిచేశారు.

శ్రీ రాజన్ పత్రికా విలేఖరి ఒకప్రత్యేక యొక్క ముఖ్య అవయవమన్నారు. పత్రికా విలేఖరి వార్తలకు మూలస్థానములను తరుచుగా దర్శించవలెగాని, ఫోనుద్వారా వార్తలను అందుకొనుట సమంజసము కాదన్నారు. వార్తలనందించువారి ముఖ్యంగా వార్తలనందుకొనిన నిశితమైన విషయములను ఎక్కువ విషయములను తెలిసికొనుట కవశ్యకము కలుగుచుగాన అదియే ఉత్తమమైన పద్ధతి అని వారభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లో రెండు రోజులు గడిపిన తదుపరి శ్రీ రాజన్ మద్రాసుకు విమానంలో వెళ్ళారు.

భారతదేశ భద్రతకు హిందూమహాసభ కార్యవర్గం సూచనలు

కలకత్తా, జులై 5

కుటుంబాల్ని పాకిస్తాన్‌లో ఉంచి పాకిస్తాన్‌లో ఆస్తులు, వ్యాపారాలుఉన్న భారతీయ ముస్లింలను అనుమానాస్పద వ్యక్తులుగా పరిగణించేట్లు తగు శాసనాలు కావించాలి గాదిగా అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గం భారతప్రభుత్వాన్ని కోరింది.

సరిహద్దు పోలీసు దళాలన్నిటినీ తక్షణమే కేంద్రాధీనం చేసుకొని నిర్వహించాలనీ లాంఛాలిచ్చి అనుమానాస్పద వ్యక్తులిప్పుడు ఇండియా - పాకిస్తాన్ సరిహద్దుల్ని దాటగలుగుతున్నారు కనుక పాస్‌పోర్టులు, విసాలవద్దతిని గట్టిగా అమలుపరచాలనీకూడా హిందూమహాసభ కార్యవర్గం కేంద్రాన్ని కోరింది.

భారత సరిహద్దుల్లో 10 మైళ్ళమేర వరకూ ఇటువంటి సందేహాస్పదవ్యక్తులు లేకుండాచూసుకోవాలనీ అటువంటివారివద్దగల మారణాయుధాలన్నింటినీ ప్రభుత్వం కైవసం చేసుకోవాలనీ రేఖ ప్రదర్శనాత్మక అనుమానాస్పద వ్యక్తుల్ని పారిశ్రామికసంస్థల నుండి ప్రభుత్వ వ్యవస్థలనుండి రేవుల నుండి తొలగించాలనికూడా సూచించబడింది. ప్రజలు ఇటువంటి వ్యక్తుల నొకకంట కనిపెట్టి ప్రభుత్వానికి తెలుపాలనివిజ్ఞప్తి చేయబడింది.

భారతదేశంలో మత సామరస్య పోషణ బాధ్యత ఇక్కడి హిందువుల మీద ప్రభుత్వంమీదకన్న పాకిస్తాని ప్రజల్లమీద అధికంగాఉన్నదనిహిందూమహాసభ కార్యవర్గంచురో తీర్మానము కావించింది. హిందూ ముస్లింప్రజలను వారి ఆస్తులను పూర్తిగా పరటాయించడమే ఈసమస్యకు సరైన పరిష్కారమని ఆ తీర్మానంలో భావించబడింది.

తూర్పుపాకిస్తాన్ శరణార్థుల దుస్థితిని గురించి ప్రస్తావిస్తూ అక్కడ వారు విడిచివచ్చిన ఆస్తుల విలువల్ని పాకిస్తాన్ ప్రభుత్వంనుండి రాబట్టడానికి భారతప్రభుత్వం ఏమి చేయనందుకు విచారం వ్యక్తపరుపబడింది. తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

నానారాష్ట్ర వ్యవహారాల్ని విదేశాంగశాఖనుండి హోంశాఖ అధీనానికి మార్చాలని ఇంకొకతీర్మానము చేయబడింది.

.....—

హైవేస్ సిబ్బందివారి వేతనములు

పేకమిషన్ కార్యదర్శివద్దకు రాయబారం

హైదరాబాద్, జులై 5

ఆంధ్రప్రదేశ్ హైవేస్ సిబ్బంది యూనియన్ కార్యదర్శి శ్రీ యం. కె. స్వామి ఈనెల 2 వ తేది వేతనముల కమిషన్ కార్యదర్శి శ్రీ మురళీధరరావును కలిసికొని వేతనముల సంఘమువారు అప్పుడప్పుడూ నిర్ణయించు స్కేళ్ళు, ముఖ్యముగా 1958 సంవత్సరంనుండి పి. డబ్ల్యు.డి శాఖ వర్కుచార్జుడు సిబ్బందివారికి అన్వయింపచేయుటలేదని నివేదించారు. ప్రభుత్వంవారిక్రింద ఉండుసిబ్బందికి వర్కుచార్జుడు సిబ్బంది వారికిఇచ్చు స్కేళ్ళలో చాలా తేడాలున్నాయని ఇటీవల ప్రభుత్వమువారు మంజూరు చేసిన శాశ్వాతిక అదనపు కరువు భత్యములోకూడా వర్కుచార్జుడు సిబ్బందివారికి రూపాయబుమాత్రమే ఎక్కువచేయడము చాలా శోచనీయమని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలోనే వేతనములసంఘపు తైర్మానును కూడా కలిసి ఈ విషయములు నివేదిస్తానని శ్రీ స్వామి అన్నారు.

.....

శ్రీ అబిద్ అలీ బ్రిటన్‌లో పర్యటన

లండన్ జులై 5

జెనీవాలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో పాల్గొనిన భారతీయ ప్రతినిధులలో ఇద్దరు- భారత జాతీయ ట్రేడు యూనియను కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ అబిద్ అలీ ఎన్ టి యు సి అస్సామ్‌శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథ్ సింగ్ బ్రిటనులో పర్యటిస్తున్నారు ఇప్పుడు. జూన్ 28వ తారీకువెళ్లు వ్యవహారాల శాఖలో ఉపమంత్రి సరుఅల్లెసునామరంబోల్డుతో చిందా తగించినారు.

లేబరు పార్టీ ప్రధాన కార్యాలయాన్ని నేషనల్ యూనియను ఆఫ్ రైల్వేమెన్ కార్యాలయాన్ని జూను 29వ చూచినారు ఈ భారత కార్మిక నాయకులు మాంచెస్టరులో ఒక వస్త్రాల మిల్లును జూను 30వ చూచినారు.

శిశువుల ప్రాణరక్షణకు కొత్త శస్త్రచికిత్స

లండన్, జులై 5

కొంతమంది శిశువులు జన్మించినప్పుడే నీలముగా ఉంటారు, కొన్ని గంటలలోనే చనిపోతారు, బిటిష్ సర్జనులు అట్టి శిశువుల ప్రాణరక్షణ శస్త్ర చికిత్సను కనిపెట్టినారు.

ఒక్క బ్రిటన్‌లోనే ప్రతి సంవత్సరమూ ఇటువంటి శిశువులు-బ్లూ బేబీస్ -4000 మంది పుడుతున్నారు. వీరి సంఖ్య 1970కి 500 అవుతుందని అంచనా. ఈ శిశువుల ప్రధాన రక్తనాళాలు కలయిక సరిగా ఉండనందున వారికి ఈ లోపం ఏర్పడుతున్నది. ఇప్పుడు కనిపెట్టిన శస్త్ర చికిత్స ఫలితంగా ఇటువంటి శిశువులు బ్రతుకుతున్నారు. ఆరోగ్యంగా పెరుగుతున్నారు.

మామూలుహృదయ కోశంలో శరీరమంతటికి హృదయకోశంలో ఓ మూలనుండి రక్తం ప్రవహిస్తుంది-ప్రాణం నిలవడానికి అవసరమయ్యే ప్రాణవాయువు రక్తంలోకి పోయే భాగం నుంచి-ఊపిరి తిత్తులలోనుండి బయటికి వస్తుంది రక్తం.

కానీ ఇటువంటి శిశువుల హృదయ కోశాలు మామూలు హృదయ కోశాలు కావు. రెండు రక్తప్రసరణ మార్గాలుంటయి. ఒకటి హృదయ కోశం ప్రక్కనుండి ఊపిరితిత్తులలోకి రెండవది హృదయ కోశం రెండవ ప్రక్కనుండి శరీరమంతటికి అంటే ప్రాణవాయువు కలసిన రక్తం శరీరంలో గుండా ప్రవహించదు. ఏదైనా చికిత్స చేస్తే తప్ప మరణం ఖాయం. విపరీత హృదయ కోశంనుంచి రక్త ప్రవాహాన్ని పూర్తిగా మార్చుతుంది ఈ కొత్త చికిత్స మామూలు పద్ధతిలో రక్తం ప్రవహించేట్టు చేస్తుంది.

నటువంటి శిశువులందరూ ఒక సంవత్సరంలోగా మరణించడం 1956 వరకూ జరిగినది హృదయ కోశంలో కృత్రిమంగా రంధ్రం వేసే పద్ధతిని 1956లో వైద్యులు కనిపెట్టినారు. అయితే ఇటువంటి చికిత్స కొంతమంది శిశువులకు మాత్రమే చేయగలిగినారు. అదీకాక చికిత్స చేసినతరువాత కూడా నీలం రంగు కొంతఉండేది. ఈ కొత్త శస్త్ర చికిత్స లండనులోని పిల్లల ఆస్పత్రిలో ఎనిమిదిమంది శిశువులకు జరిగినది. ఈ చికిత్స నాలుగు గంటలు జరుగుతుంది.

చికిత్సలో మొదటిభాగం పిల్లలు శిశువులుగా ఉన్నప్పుడు జరుగుతుంది. రెండవభాగం మూడు నాలుగు సంవత్సరాల వయస్సప్పుడు జరుగుతుంది.

.....—

తమిళనాడులో శాంతి శిబిరాలు

హైదరాబాద్, జులై 5

భాషాసమస్య పేరిట తమిళనాడులో జరిగిన దౌర్జన్యకాండలనుదృష్టిలో పెట్టుకొని ఆసమస్యయొక్క యథార్థ స్వరూపాన్ని గురించి తమిళ ప్రజల్లో విరివిగా ప్రచారం చేసి, విచ్ఛిన్నకర ధోరణులను శాంతియుత పద్ధతుల ద్వారా అరికట్టేందుకు, తమిళనాడులోని గాంధీ అనుచరులు, సర్వోదయ కార్యకర్తలు పలువురు తిరువూరుజిల్లా నీర్గాంకి అనుచోట సమావేశమై నిర్ణయించుకొన్నారు. అందు నిమిత్తము తమిళనాడుకు చెందిన వివిధ కేంద్రాలలో మొత్తము 53 శాంతి శిబిరాలు స్థాపించి 1,200 మంది సర్వోదయ కార్యకర్తలను తరఫీదు చేయుటకు కూడా తీర్మానించారు. ఆశిబిరాలన్నీ ఆయా జిల్లా సర్వోదయ మండలుల కార్యదర్శులు, సంచారకులఆధ్వర్యాన నడుపబడవలెనని నిర్ణయము జరిగింది. అందుకు అవసరమైన ఏర్పాట్లు తమిళనాడు సర్వోదయ నాయకులు చేస్తున్నారు.

.....

ఆహార కార్పొరేషన్‌లో వ్యాపారస్థులకు స్థానం

చైర్మన్ శ్రీ పాయ్ వెల్లడి

తెనాలి, జులై 5

భారత ఆహారసంస్థలో విద్యావంతులైన వ్యాపారస్థులకు సన్నిహితసంబంధాలు వుండేటుకు తాను కృషి చేస్తున్నానని ఆహారకార్పొరేషన్ చైర్మన్ శ్రీటి. ఎ పాయ్ అన్నారు.

శ్రీ పాయ్ నిన్న మైసూర్ వాణిజ్య సంస్థలో ప్రసంగించారు ఈ కార్పొరేషన్‌లో చేరడానికి ఇష్టపడుతున్న విద్యావంతులైన వ్యాపారస్థులకు అవకాశం కల్పించడానికి ప్రయత్నం సాగుతున్నదని. వారి అనుభవంతో కార్పొరేషన్ సమర్థవంతంగా నడవగలదని శ్రీ పాయ్ తెప్పారు.

వ్యాపారరంగంలోనివారు సహాయపడదలచుకొన్నప్పుడు కార్పొరేషన్, వారిసహాయాన్ని సద్వినియోగం చేసుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు,

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

6-7-1965

తెల్లజొన్నలు		89-72
పచ్చజొన్నలు		62-64
పసుపు		85-122
కందులుపెద్దవి	81-50	87-50
యెర్రకందులు	74-00	76-50
పెసర్లు	85-00	90-75
మినుములు		59-65
శనిగలు		116-117
పులవలు		60-61
తెల్లం		85-48
మిర్చి		160-195
చింతపండు		175-195
పుల్లిగడ్డ	18-50	18-44
బన్సీ గోధుమలు		112-120
యెర్రగోధుమలు		90-95
మక్కగోధుమలు		102-104
కుసుమలు	72-00,	75-00
నువ్వులు		140-189
యిలాతిపలుకు చిన్నది		100-112
,, పెద్దది		189-140
ఆముదాలు		72-81
పత్తిగింజలు		51-54
కందిపప్పు పెద్దది		117-120
చిన్నకందిపప్పు		100-104
మినుపపప్పు		88-89
పెసరపప్పు		115-119
శనిగపప్పు		128-188
సిరిశనగపప్పు		112-00
ధనియాలు		150-170
యిలాతికాయ		85-95
దేశీమిర్చి		140-160
పాతచింతపండు		150-175
ఎల్లిగడ్డ		50-82
తెల్లఉల్లిగడ్డ		19-21
నోము		65-70
శాదిపసుపు		80-85
ఎర్రనువ్వులు		55-00
మానె	25-50	25-75
కల్లిపిండి		81-50
యెరండికల్లి	28-50	28-75
ఆముదము		17-00

—....

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సిఫారసు

అఖిల పక్ష కమిటి హర్షం

హైదరాబాద్, జులై 5

ఆంగ్లో-అమెరికన్ నిపుణులు మన దేశములో 5వ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్టణములో స్థాపించుట అన్ని విధముల సమంజసమని చేసిన సిఫార్సును ఈ ఫ్యాక్టరీ సాధనకై ఇటీవల మన రాష్ట్రములో ఏర్పడిన అన్ని పార్టీల అఖిలపక్షసంఘముహర్షం ప్రకటించారు. ఈ సిఫారసును కేంద్రము అంగీకరించి ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్టణమందు స్థాపింప చేయవలెనని ఒక తీర్మానము చేశారు.

2 వ వారం

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

మంగమ్మ శపథం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రీగల్ - సైఫాబాద్

2 ఆటలు: 6-30, 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

అత్యద్భుత అసమాన మహోజ్వల పౌరాణిక గాథా చిత్రం

రంగ్‌లోక్స్:

మహాసతి అనసూయ

తా: అనితాగుహ, సాహుమోదక్, జయశ్రీగాడ్కర్, బాబులు, శివన్, సుందర్, టున్‌టున్,

దర్శకత్వం:

ధీరూభాయ్ దేశాయ్

సంగీతం:

ఎస్. ఎన్. త్రిపాఠి.

అశోక్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్.

10 సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.

సాగర్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికిందరాబాద్)

రోజు 3ఆటలు: 2-30, 6-00, 9-30

రామా ప్రభాత్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్

మినర్వా

నేడు, రేపు, గురువారము వరకు

ప్రతిరోజు ఉ॥ 11-0॥ గం॥

ప్రత్యేక ఆట:

నువ్వా - నేనా

తా: కాంతారావు, రాజనాల, రేవిక, రాజశ్రీ, కన్నాంబ, బాలకృష్ణ.

నేడే చూడండి! నేడే చూడండి!

తా: కాంతారావు, రాజనాల, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, పద్మనాభం, బాలకృష్ణ, వాణిశ్రీ, కె. వి. ఎస్. శర్మ.

కమల్ - హైదరాబాద్ అంజలి - సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి - వరంగల్. వాణి రిలీజ్.

ప్రేక్షకులచే థియేటర్లు కిక్కిరిసి పోవుచున్నవి....

అలిండియా పిక్చర్స్ సమర్పించు:



(ఈస్టుమన్ కలర్)

ప్రభాత్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

—మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్.

4వ సంయుక్త వారం

కావ్యమైన సంగీతంతో అత్యద్భుత సన్నివేశములగల చిత్రం

మూవీ ఫేర్స్:

ఆది రాత్ కే బాద్



తా: అశోక్‌కుమార్, రాగిణి, శైలేష్‌కుమార్, ఆగ.

దర్శకత్వం:

నానాభాయ్‌భట్

సంగీతం:

చిత్రగుప్త.

రాయల్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్

రోజు 3ఆటలు: 3-30, 6-30, 9-30

—మహేశ్వరి రిలీజ్

16 వ వారం

రాహత్ - ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

సెలెక్టు - బొల్లారం

రోజు 3-30, 6-00, 9-30

నిజమైన జాతీయ సంస్థ

నేటి ప్రపంచాన్ని రాజకీయ కలతలు ఆర్థిక సంక్షోభం ఆవరించాయి. జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలనే ఆసంతుష్టికరమైన చపలత్వం జీవితంలో మంచితోపాటు చెడును కూడ కలిగిస్తుంది. మృత్యు దేవత అయిన యమధర్మరాజు నుండి అమరత్వపు రహస్యాలను తెలుసుకొనే దృఢ ప్రయత్నంనుండి తప్పించే సర్వోత్కృష్టమైన ప్రతి పరిహారవస్తువు ప్రేరణను తిరస్కరించిన యువనాచికేతుని గాథ నేటి అధునికమానవునికి పురాణ యితిహాసం తలస్తుంది.

"ఆత్మను పోగొట్టుకున్న మానవుడు విశ్వాన్నంతా జయించి చేసేదేముందని" ప్రశ్నించిన ఏసుక్రీస్తుమాటలను హేళనచేశారు. ఆత్యాధునిక అభినివేశంలో 'పరిత్యాగంలో ఆనందం' ఉన్నదనేమాటలు అర్థంలేనివిగా పరిణమించాయి. అర్థం. ఆనందం అన్వేషణకు ప్రాతిపదికధర్మం కావాలని ఎలుగెత్తి ఘోషించిన వేదవ్యాస మహామని వాక్కులను అర్థంచేసుకునేవారు లేకపోవడమే గాక విన్నవారుకూడా తక్కువే.

అర్థంలేని విషయాలలోకి ఈవిధంగా మనసును చొప్పించి మానసిక ఔన్నత్యాన్ని కోల్పోకుండా, ఆత్మ దీధుతులను ప్రశమమార్గంలో పయనింపజేసుకోవడానికి ఈభారతీయ విద్యాభవన్ కళోయపడుతుంది. మహోత్సుల ప్రవచనాలు, వారి ఆదర్శాలుసామాన్యులకు నిత్యసత్యాలను జ్ఞప్తికితెస్తాయి ఋజువైనవలత్యసమన్వితమైనఅర్థవంతమైన తీరిశాన్ని గడిపేందుకు అసత్యాలు సామాన్యులనిరంతర ప్రోద్బల్యకారులుగ వంచహరించాలంచే వాటితోఅతను నిత్యం సన్నిహితసంబంధం కలిగి వుండాలి.

ఒకేతీరు ఆలోచనాపరులు పదుగురూ కలిసి పనిచేస్తేనే యీ కలియుగములో ఏ ఉద్యమమున్నా పటిష్ఠవంతంగా నిలబడగలదు సంస్థలుజాన్ని రూపొందించుకొని, దానికి బలాన్నీ, స్థిరత్వాన్నీ సంతరింపజేసుకొంటూ పలువిధాలుగా దానిని ఆదరణలోకి తీసుకు రావలసి వుంటుంది. సంస్థ అనే సౌధంలో వ్యక్తి విలువలను రాళ్ళుగా పేర్చి హృదయపూర్వకమైన కృషితో పనికి పూనుకోవాలి.

ఎన్ని లోపాలున్నప్పటికీ, ఎన్ని పరిమితులు ఏర్పడినప్పటికీ ఆ రకమైన సంస్థగా పనిచేయడానికి యీ భవన్ ధైర్యంగా ముందుకొచ్చింది. యిది మామూలుసంస్థకాదు. మామూలు సంస్థ ఎప్పుడూ ఒక్కలాగే వుండిపోతుంది. దానికి చలనం వుండదు. కాని ఈ భవన్ నిరంతర కార్యాచరణలో, అనవరతకృషిలో నిరతమూ పరిశ్రమిస్తూనే వుంటుంది. ఒక లక్ష్యం సాధించగలిగినప్పుడు మరొకటి, ఆ తరువాత యింకొకటి. ఆలాముందుకు చొచ్చుకుపోతూనే వుంటుంది.

కచ్ ఒప్పందం పాకిస్తాన్ విజయమట

ఇండియాను మధ్యవర్తిత్వానికి ఒప్పించామని ప్రగల్భాలు

పెషావర్, జులై 5

కచ్ భాండువ వివాదంపై మధ్యవర్తిత్వ సూత్రాన్ని భారత దేశముచే పాకిస్తాన్ ఆమోదింపచేసి విజయాన్ని సాధించినదని పాకిస్తాన్ సమాచార మంత్రి ఖ్వాజా షహాబుదీన్ వ్యాఖ్యానించారు.

గత శనివారము ఇక్కడ తమకు జరిగిన సన్మానములో ప్రసంగిస్తూ ఇప్పటివరకు భారతదేశము పాకిస్తాన్ తోగల వివాదాల పరిష్కారానికిమధ్యవర్తిత్వ సూత్రాన్ని అంగీకరించనిరాకరించిందన్నారు.

ఇప్పుడు కచ్ వివాదము విషయములో ఈ సూత్రాన్ని భారత దేశము అంగీకరించినది కావున ఇకముందు దీన్ని ఇతర వివాదాల పరిష్కారానికి గూడా అనుసరింప వచ్చునారుపీరు.

ఈ భవన్‌ను నెలకొల్పాలన్న భావం ఆదిలో యిరువురు వ్యక్తుల హృదయాలలోనుంచి ఉదికి వచ్చింది. సాంప్రదాయకమైన సాంస్కృతిక స్వరాజ్యాన్ని నిర్మింపజేసుకోవడం, అది సాధించుకున్న విమ్మట రాజకీయ స్వరాజ్యాన్ని స్థిరీకరించుకోవడము వీరి లక్ష్యం. ఈ యిరువురూ తమ అభిప్రాయాలను అప్తుల ముందు వెళ్ళబోసుకున్నారు. సహృదయంతో వెనువెంటనే వారు ముందుకొచ్చారు.

ఈ ఊహకు భగవదాశీర్వాదము లభ్యమైనది. మొట్టమొదటి విరాళం ఒక అదృశ్య దేవత నుండి లభించడం వ్యాపారా యీ సంస్థ వ్యవస్థాపకులకూ, వారి కార్యక్రమ సత్వర విజయానికీ, భగవంతుని ఆశీస్సులు గూడ లభ్యమైనవి.

ప్రాచీన భారతీయ సంస్కృతిలోని, వారసత్వములోని జీవిత విలువలను పుణికి పుచ్చుకుని, ఆ విలువల, అంతరాత్మకు భంగము కలుగకుండా వాటిని వర్తమాన కాలానికి అనుగుణ్యంగా మలచుకొనవలెననుఉత్కట్ఠ యానికి అంకితమైన ఒక సంస్థలో యీ ఊహ క్రమంగా రూపకల్పనచేసుకున్నది.

సాంప్రదాయకమైన సంస్కృతవిజ్ఞానపు పునరుద్ధరణతో ప్రారంభమై క్రమక్రమంగా బహుముఖ వ్యాప్తినంది, మన భారతీయ సంస్కృతి యొక్క విశాల మందిరముగా భారతీయవిద్యాభవన్ అభివృద్ధి చెందినది. ప్రాచీన మరియు ఆధునిక భారత భూమికి సంబంధించిన పారాణిక శాస్త్రాలు వృత్యము, నాటకము, సంగీతము, వ్యవసాయము, ఇంజనీరింగ్, ఆర్నలిజమ్‌తదితరవిద్యలు ఒక్కొక్కటి ఒక పావన శారద స్వరూపిణిగా యిచ్చుట శక్తి శ్రద్ధలతో పూతింపబడుతున్నవి. ఇందుకు తోడు భారతీయ విద్యాభవన్ ప్రచురించేపుస్తకాల ద్వారా బహు భాషల పత్రికల ద్వారా అమరమైన, అపాదియయిన భారతీయ సంస్కృతీ సందేశము, భారతదేశపు పాడి ఇంటాబయటాదశదిశలా ప్రచలితమగుచున్నవి.

చిన్న ప్రమిదగా అవతరించిన విద్యాభవన్ ప్రస్తుతమైన శాంతి పుంజంగా పరివర్తితమైనది. బొంబాయి నగరములో పాతపడిన బోధివృక్షము మన దేశంలోనూ విదేశాల్లోనూ వివిధ ప్రాంతాలయందు వేళ్ళూను కుంటున్నది. గడచిన సంవత్సరాల్లో ఎంతో మంది సహచరుల నుండి ఉదారమైన, అపారమైన ఆర్థిక, నైతిక సహాయ సానుభూతులనువిద్యాభవన్ అందుకున్నది. సమాజంలోని విభిన్న తరగతులకు చెందిన వారు, వివిధ వర్గాలవారు, విభిన్న విశ్వాసాలవారు, రకరకాలరాజకీయాభిప్రాయాలున్నవారు, ధనికులు, ధనికులు కాని వారు ఉన్నతులు, ఉన్నతులుకానివారుఒకరేమిటి ప్రతిఒక్కరు విద్యాభవన్ మీద కటాక్ష వీక్షణాలను కురిపించినారు. అనధికారికమైన సహకార ప్రయత్నం వలన భారతీయ విద్యాభవన్ ఒక అద్భుతమైన జాతీయ సంస్థగా అభ్యున్నతి పొందినది.

శ్రీ కామరాజ్ గృహ సేవకుని వివాహం

ఎట్టాయపురం, జులై 5

గత పదిహేను సంవత్సరాలుగా తన ఇంట్లో సేవకుడుగా ఉంటున్న భయిరవస్వామి అనువాతనికి నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ వివాహం జరిపించారు. కోవిలపట్టిలో నేడే వివాహం జరిగింది. శ్రీ కామరాజ్ స్వయంగా కానే ఎల్లరికీ శుభలేఖలు పంపారు.

మద్రాసు హోంమంత్రి శ్రీ పి. కక్కన్, స్థానిక పరిపాలనాశాఖమంత్రి అబ్దుల్ మజీద్, మద్రాసు స్పీకర్ శ్రీ చెల్ల పాండ్యన్, తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి పలువురు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు నేడీ వివాహానికి వచ్చారు.

"కచ్ ఒప్పందంపై ప్రభుత్వం మళ్ళీ ఎన్నికలు జరపాలి"

శ్రీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ సవాల్

నాగపూర్, జులై 5

కచ్-సింధ్ సరిహద్దు ప్రాంతముపై భారత్-పాక్ మధ్య జరిగిన శాంతిపరిరక్షణ ఒప్పందానికి భారత ప్రజలు కట్టుబడివుండవలసిన అవసరము లేదని జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయనివ్రపకటించారు

ఇక్కడ స్థానిక శాఖ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో శ్రీ ఉపాధ్యాయ ఉపన్యసించారు; ఈ ఒప్పందాన్ని ప్రజలు ఆమోదించిన పక్షంలో దానిని ఎన్నికలద్వారా నిరూపించాలి. ఈ ప్రశ్నపై దేశములో మళ్ళీ ఎన్నికలు జరిపి ప్రభుత్వానికి ప్రజలఅండవున్నదో లేదో చూసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సవాలుచేశారు.

శాస్త్రిప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని దుర్వినియోగం చేసిందని, ప్రజల ప్రతినిధినిగా ఈ ప్రభుత్వం ఇక వుండడానికి వీలులేదని ఆంగ్లో-అమెరికా వొత్తిడికి లోనై వారిఎత్తులకు మోసపోయారని శ్రీ ఉపాధ్యాయ వక్కాణించారు.

ఈ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ వీధులగుండా జనసంఘం కార్యకర్తలు ఊరేగింపు లేవదీశారు.

ఉత్తర ఇటలీలో వడగళ్ల వాన

రోమ్, జులై 5

ఉత్తర ఇటలీలో నిన్న తుఫాను వానతోపాటు పెన్నిస్ బంతుల ఆకారంలో పడిగళ్ళు కురిశాయి. ఫలితంగా ఒక మనిషి మరణించాడని, కొందరు గాయపడ్డారని తెలుస్తున్నది.

ఈ తుఫాను చెట్లను పెరికివేసిందని, కార్లను తలకిందులుగా చేసిందని ఇంటి పైకప్పులను ధ్వంసం చేసిందని వివరాలు తెలుపుతున్నాయి.

టెలిఫోను వైర్లు తెగిపోయాయి. కొన్ని ప్రాంతాలలో వడగళ్లు మరీ పెద్ద సైజులో పడి దారికి బాగా అటంకము ఏర్పడింది.

దక్షిణ ఇటలీలో వడ గాల్పులు వీస్తున్నాయని కూడా వార్త చేరింది,

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి జులై 7 వ తేదీన కారులో తెనాలికి బయలుదేరివెళ్తారు. సాయంకాలం ఎడ్లపల్లిలో బహిరంగసభలో ఉపన్యసిస్తారు మర్నాడు గిద్దలూరులో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. 9 వ తేదీన బత్వేలులో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. మర్నాడు కడపలో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. 11వ తేదిగుంట పాఠశాల ఉత్సవంలో పాల్గొంటారు. తర్వాత మద్రాసుకు వెళ్తారు. 11 వ తేదీన సాయంకాలం మద్రాసు నుంచి విమానంలో రాజధానికి చేరుకుంటారు.

రెవిన్యూశాఖా మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి జులై 8 వ తేదీన హైదరాబాద్ నుండి కర్నూలు బయలుదేరుతారు. తరువాత గిద్దలూరు వెళ్లుతారు. ఆయన జులై 10 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు, రెవిన్యూ మంత్రి తిరిగి జులై 12 వ తేదీన వరంగల్ వెళ్ళి అక్కడ జిల్లా గీతపని వారి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. అదేరోజు రాత్రి శ్రీ రామచంద్రారెడ్డి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఎక్సైజు, మద్యనిషేధ సాంస్కృతిక శాఖామంత్రి శ్రీ యమ్. ఆర్. అప్పారావు జులై 7 వ తేదీన హైదరాబాదు నుండి అలంపూర్ బయలుదేరుతారు మ్యూజియమ్‌ను సందర్శించిన తరువాత అదేరోజు రాత్రి హైదరాబాదు చేరుకుంటారు.

సహకారశాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి జులై 8వ తేదీన హైదరాబాదు నుండి చీరాలకు బయలుదేరుతారు. మరునాడు చీరాల నేతపని వారి సహకారసంఘపు భవనాలకు సహకారశాఖామంత్రిప్రారంభోత్సవం చేస్తారు. ఆయన జులై 10 వ తేదీన కృష్ణాజిల్లాలో పర్యటిస్తారు.

అధికార భాషగా సంస్కృతం అవసరం

నగరంలో సంస్కృత విధానసభ ఏర్పాటు: భాషావివాదానికి సరైన పరిష్కారమార్గమని వివరణ

హైదరాబాదు, జులై 5

గతవారం సంస్కృత భాషా మేధావుల సమావేశం ఒకటి శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో జరిగి దేశం అధికార భాషగా సంస్కృతాన్ని పరిగణించాలని ఇదే ఈనాటి భాషావివాదానికి సరైన పరిష్కారమని తీర్మానించబడింది. సమావేశానికి ప్రొ॥ మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో సంస్కృతవిధాన సభ అను సంస్థఒకటి ఏర్పాటు చేయబడింది. దీనికి శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 5గురు ఉపాధ్యక్షులు, 8గురు కార్యదర్శులు, 16గురు సభ్యులు కూడా ఎన్నుకోబడ్డారు. తగు ప్రాతినిధ్య కల్పనకై కోఆప్టు సభ్యులకు కూడా అవకాశం కల్పించబడింది.

ప్రొ॥ మామిడిపూడి వెంకటరంగయ్య తమ ప్రసంగంలో ఇప్పటి త్రిభాషా సిద్ధాంతంవల్ల రాజకీయ రంగంలోను ఉద్యోగ రంగంలోను హిందీప్రాంతాల ప్రాబల్యం ఎలా పెరుగగలదో వివరించి ఇందువల్ల ప్రజాస్వామ్యమే దెబ్బ తింటుందన్నారు. దేశానికి ఒకటే అధికారభాష ఉండాలి. అది అన్యదేశ భాష కారాదు. మరో ప్రాంతీయ భాషకూడా కారాదు. ఏదో ఒక ప్రాంతీయ భాషను అధికార భాష కాపిస్తే మిగతా ప్రాంతాలవారికి అననుకూలముగా ఉంటుంది. కాబట్టి భారతీయ భాషలన్నింటికి మాతృభాష అయిన సంస్కృతాన్ని అధికారభాష కాపిస్తే భాషా వివాదాలు తొలగి పోగలవన్నారు. అధునాతనావసరాలకు కూడా సంస్కృతభాష సరిపోగలదని ఆయన వివరించారు.

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ప్రసంగిస్తూ ప్రజల్లో సంస్కృతాన్ని సత్వరం అవగాహన పరిచి వాడుకలోకి తేవడానికి 25 సూత్రాల పథకం ఒకటి ప్రతిపాదించారు. అధికారభాషగా సంస్కృతభాష అర్హతను, విశిష్టతను, అవసరాన్ని పేర్కొంటూ శ్రీయుతులు అరవముదు అయ్యంగార్, ఎస్.టి.డి. వరదాచార్యులు, ప్రద్యుమ్నాచార్య, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, డా॥ బి. రామరాజు, ఏ. టి. వి. రామానుజస్వామి మున్నగువారు ప్రసంగించారు.

నగర ద్రాక్ష తోటల యజమానుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, జులై 5

హైదరాబాదు ద్రాక్షతోటల యజమానులసంఘపు సర్వసభ్య సమావేశం ఐ.ఎం.ఎ. హాలునందు శ్రీయస్. మాలకొండారెడ్డి అధ్యక్షతన ఈదినము జరిగినప్పుడు శ్రీయుతులు ఆర్. శంకర్ పిళ్ళ ఈసంఘమునకుఅధ్యక్షుడుగాను, వల్లభదాస్ ఉపాధ్యక్షుడుగాను, సి. హెచ్. వెంకటేశ్వరరావు కార్యదర్శిగాను, సి. హెచ్. రామయ్య సంయుక్త కార్యదర్శిగాను, గోపాల్ రెడ్డి కోశాధికారిగాను ఎన్నుకోబడిరి. పార్లమెంటు సభ్యుడు శ్రీరఘోత్తమ రెడ్డి, శ్రీయుతులుపి.యల్. బాబారి, యస్, మాలకొండారెడ్డి, గోవిందదాస్, సి. హెచ్. సత్యనారాయణరావు, కె. వెంకటేశ్వరరావు, టి. నాగేశ్వరరావు కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకోబడిరి.

వ్యవసాయ, ఆహార శాఖా మంత్రి శ్రీ ఎ.జలరామిరెడ్డిని తమసంఘమునకు పోషకుడుగా ఉండుటకు అహ్వానించవలెనని తీర్మానించారు.

సర్వసభ్య సమావేశము ద్రాక్షతోటల పెంపకము విషయమై ఎప్పటికప్పుడు తెలియచేయు కొత్త విధానములను ఒకమాస,వార్తావళికద్వారాగాని, మాగజైనుద్వారాగానిసభ్యులకందరికి తెలియచేయవలెనని కార్యనిర్వాహకవర్గమువారిని ఆదేశించారు; ద్రాక్షతోటల పెంపకము విషయమై అఖిలభారత గోష్ఠిని హైద్రాబాదునందు ఏర్పాటుచేయవలెనని, ఈ సందర్భములో కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల సహకారమును పొందుటకు తగు కృషి చేయవలెనని కార్యనిర్వాహక వర్గము వారిని ఆదేశించారు.

నిష్క్రమించు అధ్యక్షుడు శ్రీ మాలకొండారెడ్డి సంఘమునకు చేసిన అపారమైన సేవను సంఘ సభ్యులు శ్లాఘించారు.

పైలట్ పై హిప్నోటిజమ్ ప్రయోగం

వాషింగ్టన్, జులై 5

ఇటీవల జరిగిన ఒక పౌరిశా ఫైటర్ విమానంలో జ్ఞానశక్తిని కోల్పోయిన పైలట్‌ను విమానాన్ని ప్రమాదంగురించి ఎన్నో ప్రశ్నలు వేసి, మనోవశీకరణం (హిప్నోటిజమ్) ద్వారా ప్రమాదం ఎలా జరిగిందో విజయవంతంగా తెలుసుకోగలిగారని అమెరికా వీరయాన బోర్డువారు ప్రకటించారు.

మామూలుగా ప్రమాదాలుజరిగిన ఇలాంటి కేసులలో సత్యాన్ని తెలుసుకోడానికి ఉపయోగించేపద్ధతులకంటే పైలట్ పై హిప్నోటిజమ్‌ను ప్రయోగించి వాస్తవాన్ని తెలుసుకోడం మెరుగయిన పద్ధతని తెలుతున్నారు. ఈ పైలట్ ఈలాంటి చికిత్సకు తానే అంగీకరించాడని ప్రశ్నించిన మానసిక శాస్త్రవేత్తలకు సరియైనసమాధానాలు ఇవ్వగలిగాడని లోర్డు వెల్లడించింది.

ఈ హిప్నోటిజమ్ పద్ధతివల్ల పైలట్ సాధారణ జ్ఞానశక్తితో కూడా చెప్పలేని కొన్ని విశేషాలను వెల్లడించాడు. అతని మానసిక ఉపరితలంలో దాగిన ఇతర విషయాలు ఉదాహరణకు తాను తీసుకవెళ్లిన ప్రయాణికులు నడిపిన మోటారుకార్ల నంబర్‌లుకూడా అతను చెప్పాడు.

మాస్కో చలన చిత్రోత్సవం ప్రారంభం

ఆహ్వానానికి చైనా తిరస్కారం

మాస్కో, జులై 5

మాస్కోలో ఈవేళ నాల్గో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ప్రారంభమైంది. క్రెమ్లిన్‌లోని సమావేశ మందిరంలో ఈఉత్సవంనేడు మొదలుపెట్టబడింది. అరువేల మంది హాజరైనారు. చలనచిత్రాల నిర్మాత ముండలి సభ్యుడు భారతీయదర్శక నటనిర్మాత అగు శ్రీ రాజ్‌కపూర్ కూడా వేదిక మీద ఆసీనుడయ్యారు.

ఈచలనచిత్రోత్సవంలో 67దేశాలు పాల్గొంటున్నాయి. రష్యా ఈఉత్సవములో పాల్గొనలేదిగా ఆహ్వానం పంపినా చైనా నిరాకరించింది. 58 దేశాలు పోటీకి చిత్రాల్ని పంపాయి; 14దేశాలు పరిశీలకుల్ని పంపాయి..

వైద్య విద్యాన్ పరీక్షలు

హైదరాబాదు జులై 5

వైద్యవిద్యాను పరీక్షలు 1965 సం॥రం॥ సెప్టెంబరు 29వతేదీ మొదలు అక్టోబరు 8వతేదీ వరకు విజయవాడ రామచంద్రి కేంద్రముల యందు జరుగును. అనుమతి గల్గులు మాత్రం పరీక్షకు దరఖాస్తు చేయవలసియుండును. దరఖాస్తులు రుసుము ఆగస్టు నెలాఖరులోగా చేరవలెను. వివరములు రు0-50 పైసలు పరీక్షా కార్యదర్శి పేర విజయవాడ-2 పంపవలెను.

పెద్దనగరాల్లో రేషనింగ్

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డిమాండు

పూనా, జులై 5

ఐదు లక్షల జనాభామించిన నగరాలన్నింటా చట్టబద్ధంగా రేషనింగ్‌ను ప్రవేశపెట్టాల్సిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ సూచించారు.

కొరత రాష్ట్రాలలో సహా అన్ని రాష్ట్రాల్లోనూ పండించిన రైతుల అవసరాలకు పోగా అమ్మకానికి ఉంచే మిగులు ధాన్యమంతా కొనే గుత్తాధికారం, రేషనింగ్ ఉన్న నగరాల్లో మినహాయించి మిగతా దేశమంతటా స్వేచ్ఛగా ధాన్యం రవాణా, రైతులకు అధికధాన్యోత్పత్తికై ప్రోత్సాహము మున్నగునవి కూడా అమలు జరుగాలని శ్రీ పి. సి. సేన్ అన్నారు.

ఈ రాత్రి శ్రీ సేన్ కాంగ్రెసు భవన్‌లో కాంగ్రెసుకార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

దేశంలో ఆహార సమస్యా పరిష్కారము గురించిన అభిప్రాయాల్లో శ్రీ సేన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్ వేర్వేరుగా ఉన్నారు.

శ్రీనాయక్ సూచించినట్లు మద్యనిషేధాన్ని సడలించాలనీ బలవంతాన చట్టం చూపించి మద్యనిషేధాన్ని అమలుపరచజాలమని శ్రీసేన్ తెలిపారు. అక్రమపారావ్యాపార నేరాలు అధికమౌతున్నప్పుడు మద్యనిషేధము విజయవంతం కాజాలదన్నారు.

బెంగాల్‌కు మహారాష్ట్రకు కొన్ని సమాన గుణాలున్నాయని శ్రీ పి.సి. సేన్ ఛలోక్తిగా చెప్పారు. మేధావుల సంఖ్య తీసుకుంటే ప్రథమస్థానం మహారాష్ట్రకు తర్వాతిస్థానం బెంగాల్‌కు లభించవచ్చు. ఉభయరాష్ట్రాలవారూ ఉద్రేకశీలంకలవారే. తమ వ్యాపారాన్నంతా పార్సీలకు, గుజరాతీలకు, బెంగాలీలకు వదిలి కూర్చుంటారు. ఉభయ రాష్ట్రాల్లోనూ కాంగ్రెసులో ముఠాలులేవు; రెండు రాష్ట్రాలూ కొరతరాష్ట్రాలే అని శ్రీ సేన్ తెలిపారు.

పెరూలో మార్షల్ లా నిబంధనలు

లిమా (పెరూ), జులై 5

పెరూ ప్రభుత్వము నేడు పెరూ అంతటా మార్షల్ లావంటి నిబంధనల్ని అమలు పరిచింది. 30రోజుల పాటు పెరూలో రాజ్యాంగము రద్దు పరచబడింది.

పెరూలో కమ్యూనిస్టుల వాయత్వాన పెరిస్టులు విజృంభిస్తున్నట్లు తెలుపబడుతున్నది.

గత వారాంతాన ఇక్కడి ఒక మెరిశాహోటల్‌లో బాంబు పేలుళ్ళవల్ల ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. —

హైదరాబాదు, జులై 5

ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్వర్యాన తిలక్ రోడ్డులో గల వారి భవనమునందు ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఓరియంటల్ కళాశాల ప్రారంభింపబడుతుంది. దీనిలో బి. ఓ. యల్. ఓరియంటల్ భాషల డిప్లొమా తరగతులలో శిక్షణ ఇవ్వబడుతవి. ఈ తరగతులలో ప్రవేశము కోరు అభ్యర్థులు ఇతర వివరాలకు పరిషత్తు కార్యదర్శికి వ్రాసి తెలుసుకోవచ్చును.

సిడ్నీలో రవాణా కార్మికుల సమ్మె

56వేల మంది పాల్గొన్న వైనం

సిడ్నీ, జులై 5

మధ్యరాత్రి (ఆదివారము) నుండి న్యూసౌత్‌వేల్స్ ప్రభుత్వబస్-ట్రేమ్ సర్వీసులు అన్నీ ఆగిపోయాయి 24 గంటల పాటు జరుగుతున్న రవాణా శాఖవారి సమ్మెలో మొత్తము 56వేల మంది కార్మికులు పాల్గొన్నారు, కార్మికుల జీతాలలో వృద్ధి జరగాలన్న వీరి కోరికను ప్రభుత్వం తిరస్కరించిన ఫలితంగా ఈ సమ్మెకు పిలుపు ఇచ్చారు

సిడ్నీనగరంలోరవాణాసౌకర్యాలు లేక ప్రజలు ఎన్నడు గురికానన్ని ఇబ్బందులకు లోనయ్యారు. ఆఫీసులకు వగైరా చేరడానికి ప్రజలు ట్యాక్సీలు ప్రయివేటుబస్సులు, ప్రయివేటుకార్లు, పడవలను ఉపయోగించుకొన్నారు.

వర్తకునికి జరిమానా

హైదరాబాద్, జులై 5

నరసరావుపేటలోనిఇనప వర్తకుడు శ్రీ తులాబండుల వీరయ్య అక్రమ తూకాలు వాడినందుకుగాను నరసరావుపేటలోని కొలతలు తూకాలు ఇనస్పెక్టరు కేసు నమోదుచేయగా, నరసరావుపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు కేసు విచారణజరిపి ఆ వర్తకునికి రూ. 250 జరిమానా విధించారు.

పైలట్ సమ్మె

సిడ్నీ, జులై 5

సిడ్నీ నగరంలో రవాణా సౌకర్యాలు లేక ప్రజలు ఎన్నడు గురికానన్ని ఇబ్బందులకు లోనయ్యారు. ఆఫీసులకు వగైరా చేరడానికి ప్రజలు ట్యాక్సీలు ప్రయివేటుబస్సులు, ప్రయివేటుకార్లు, పడవలను ఉపయోగించుకొన్నారు.

కేవడాఖాన్ బస్తి పరిస్థితి

నగర మునిసిపల్ నాయకుల పరిశీలన

హైదరాబాదు, జులై 5

హిమాయత్‌నగరు లోని కేవడాఖాన్ అను ప్రదేశములో నివసించుచున్న దాదాపు 800 మంది కార్మికకుటుంబముల వారి నీటిఅవసరములను తీర్చుటకు ఒక్కటే ఒక్క కొళాయి ఉన్నదని తెలుస్తున్నది.

ఈరోజు శాసనసభ డిప్యూటి స్పీకరు శ్రీ వాసుదేవనాయక్, మునిసిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ కె. వి. నరసింహాచార్యులు, మునిసిపల్ స్థాయీసంఘ సభ్యుడు వ్యాయవాది శ్రీ జగ్‌జీవన్‌ప్రసాద్ మొదలగు ప్రభృతులు కాలినడకన ఈ ప్రదేశమును సందర్శించి ఈ అంశాన్ని పరిశీలించారు. విద్యుచ్ఛక్తి, మురికినీరు పోవుటకు తగుసదుపాయములు కూడా వీరికి లేవని తెలియవచ్చినది.

జెకోస్లావేకియా నుండి 20 వేల రైఫిళ్ళ దిగుమతి

సివిలియను శిక్షణ కార్యక్రమాల నిమిత్తం

న్యూఢిల్లీ, జులై 5

వివిధ రాష్ట్రాలలో సివిలియను శిక్షణ కార్యక్రమాల నిమిత్తం భారత దేశం జెకోస్లావేకియా నుండి 20 వేల రైఫిళ్ళను కొనుగోలుచేస్తున్నది. ఈ రైఫిళ్ళ తొలికిస్తా సప్లయి అప్పుడే ఒక నౌక ద్వారా పంపబడింది. ఈ తొలి సప్లయి నుండి రైఫిళ్ళను పశ్చిమ బెంగాల్ హోంగార్డులకు ఇస్తారు.

ఈ రైఫిళ్ళ సప్లయికై స్టేట్ ట్రేడింగు కార్పొరేషను, ప్రేగ్‌లోని అమ్నిపోల్ ఫారెను ట్రేడ్ కార్పొరేషన్ల మధ్య ఒప్పందం కుదుర్చుకోబడింది.

12 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్
అంతస్తులు
దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్ B.A.,

బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

8-7-65 గురువారం గొప్ప విడుదల

అతడు ఆకాశరామన్నే, అతడే వసంతరాయలు, మరి భజరంగశాస్త్రి కూడా అతడే, కోయదొరకూడాను, చివరకు ముసలమ్మకూడా అతడే!

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి.

కా॥ కాంతారావు, రాజశ్రీ, రాజనాల, రామకృష్ణ, డా॥ ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, చదలవాడ, రాజబాబు, వాణిశ్రీ, మీనాకుమారి

అశోక్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

జులై 8 నుండి 11 తేది వరకు ప్రతిరోజు 4 ఆటలు:
11-00, 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ — వరంగల్ — పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd.
Golkonda Printing Press Hydrabad (A.P.)

మేలైనరకం నూతన డిజైన్ క్రాకరీ

సరసమైన ధర హోల్‌సేల్ డీలర్లకు ప్రత్యేక తగ్గింపు

బాంబల్లి స్టేషన్‌రోడ్, హైద్రాబాద్-(ఆం.ప్ర)

H.C.H. Hindustan Crockery House
all NEW DESIGN
NAMPALLY STATION ROAD, HYDERABAD, A.P.
PHONE NO. 47152
WHOLE SALE & RETAIL

9-7-65 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

మహాప్రస్థాన్ సమర్పించు: * పూర్ణిమ *

దర్శకత్వం: నరేంద్రసూరి.
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

కథ, సంభాషణలు: ఎస్. ఎమ్. అబ్బాస్.

తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్, దుర్గాఖోటె, హనీఇరానితో ప్రవీణ్ చౌదరి, కాజ్లు మహమూద్.



నౌరంగ్ పర్ కంటిమన్డు, హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

శుక్రవారం 9 నుండి 11 ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

వేడే అడ్వాన్స్ బుకింగ్:

నౌరంగ్ (హైద్రాబాద్) ఉ॥ 10 నుండి 1 గం॥ మరియు 3 నుండి 8 వరకు
మినర్వా (సికింద్రాబాద్) ఆటల వేళలలో.